# ముక్కోటికి సర్వం సిద్ధం



- నేడు తెప్పోత్సవం, రేపు ఉత్తర ద్వార దర్శనం
- భక్తుల కోసం సకల సౌకర్యాలు

2 లో

www.prajapaksham.in
ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్తంభాద్రి భద్రాద్రి
సోమవారం | 29 | డిసెంబర్ | 2025 పేజీలు : 8

# కాంగ్రెస్‌తోనే దేశానికి రక్ష



**-మత విద్వేష రాజకీయాలు దేశానికి నష్టం**
**-ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసే కుట్ర**

**ప్రజాపక్షం/ ఖమ్మం :** దేశ రక్షణకు కాంగ్రెస్ భావజాలమొక్కటే మార్గమని కాంగ్రెస్ భావజాలం ఉన్నంత కాలం దేశ రక్షణకు ఇబ్బంది లేదని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో కాంగ్రెస్ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జరిగిన మీడియా సమావేశంలో భట్టి విక్రమార్క మాట్లాడుతూ దేశ ప్రజల కోరిక మేరకు స్వాతంత్ర్య ఉద్యమానికి కాంగ్రెస్ పార్టీ నాయకత్వంవహించిందని అటువంటి మహోత్తర కాంగ్రెస్ ఆవిర్భవించిన రోజు డిసెంబర్ 28 అని కాంగ్రెస్ అంటేనే ప్రజల పార్టీ అని ఆయన తెలిపారు. దేశంలో కొన్ని శతాబ్దాలుగా కుల, మత బేధం లేకుండా ప్రజలు జీవనం కొనసాగిస్తున్నారని రాజకీయ లబ్ది కోసం ఇటీవల కొన్ని పార్టీలు కులాలు, మతాల మధ్య చిచ్చుపెడుతున్నాయని ఆయన ఆరోపించారు.

మిగతా 2లో..

# నేటి నుంచి సభాపర్వం

**-రిజర్వేషన్లు, ఎన్నికలు, ప్రాజెక్టులపై కీలక నిర్ణయాలు**






**ప్రజాపక్షం/ ఖమ్మం :** శాసనసభ సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ దఫా సమావేశాలు అత్యంత ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. ముఖ్యంగా సాగునీటి ప్రాజెక్టుల సత్వర నిర్మాణంపై కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. ఎంపిటిసిలు, జెడ్పిటిసిలు, మున్సిపల్, కార్పోరేషన్ ఎన్నికలకు సంబంధించి కూడా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయాలు అసెంబ్లీలో తీసుకునే అవకాశం ఉందని సమాచారం. గతంలో బిసి రిజర్వేషన్ బిల్లును ఆమోదించిన రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం 42 శాతం బిసి రిజర్వేషన్ బిల్లుతో తీసుకు వచ్చిన జీవోను రద్దు చేయడంతో రానున్న ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికల్లో ఎలా 42 శాతాన్ని అమలు చేయాలన్న దానిపై కూడా విస్తృత చర్చ జరిగే అవకాశం ఉంది. సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించి ముఖ్యంగా పాలమూరుపై బిఆర్ఎస్ రాద్ధాంతం చేస్తుండడంతో సాగునీటి ప్రాజెక్టుల చర్చ ఈ దఫా శాసనసభలో ప్రధాన అంశం కానుంది. సహకార సంఘాల పాలక వర్గాలను రద్దు చేసిన ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించకుండా నామినేటెడ్ పద్ధతిని అమలు చేయాలన్న ఆలోచనలో ఉంది. ఇందుకు అనుగుణంగా శాసనసభలో బిల్లు ప్రవేశపెట్టి ఆమోదం పొందే అవకాశం ఉంది. ఇదే జరిగితే ప్రాథమిక సహకార సంఘాల నామినెటెడ్

మిగతా 2లో..

# సత్తుపల్లి కీర్తిని పెంచేలా పని చేద్దాం



**-గంగారంలో ఇంటిగ్రేటెడ్ పంచాయతీ కార్యాలయం నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల**

**ప్రజాపక్షం/సత్తుపల్లి:** సత్తుపల్లి నియోజకవర్గానికి మాజీ ముఖ్యమంత్రి జలగం వెంగళరావు తీసుకొచ్చిన కీర్తిని కాపాడుకుంటూ, అంతకంటే ఎక్కువ కీర్తి సత్తుపల్లికి వచ్చేలా పని చేశానని, రానున్న రోజులలో సత్తుపల్లి కీర్తి పెరిగేలా అందరం కలిసి పని చేద్దామని సూచించారు. రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు. ఆదివారం మండల పరిదిలోని గంగారం గ్రామంలో గ్రామాభివృద్ధి ప్రదాత దాసరి మధుమోహన్ రెడ్డి సొంత నిధులతో నిర్మించనున్న ఇంటిగ్రేటెడ్ పంచాయతీ కార్యాలయంకు సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ తో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ 1964 ప్రాంతంలోనే సత్తుపల్లి మండలం కిష్టారం, గంగారంలో హై స్కూల్ నిర్మాణ పనులు జరిగాయన్నారు. త్వరలోనే శ్రీరామచంద్ర స్వామి దయతో గోదావరి జలాలు బేతుపల్లి చెరువుకు చేరు కుంటున్నాయని

మిగతా 2లో..

# యువతే దేశానికి వెన్నముక



**-యువశక్తిని నిర్వీర్యం చేస్తున్న పాలకులు**
**-ప్రజా ఉద్యమాల్లో ముందు వరుసలో నిలవండి**
**- సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం**
**-కవాతు చేసిన జనసేవాదళ్**

**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ :** యువతే దేశానికి వెన్నముక అని అటువంటి యువ శక్తిని పాలకులు నిర్వీర్యం చేస్తున్నారని సిపిఐ జాతీయ సమితి సభ్యులు, జనసేవా దళ్ రాష్ట్ర బాధ్యులు బాగం హేమంతరావు తెలిపారు. ప్రజా ఉద్యమాల్లో యువత ముందు నడిచినప్పుడే సమాజంలో మార్పు త్వరితగతిన సాధ్యమవుతందని ఆయన తెలిపారు. ఆదివారం ఏదులాపురం మున్సిపాలిటీపరిధిలోని వరంగల్‌క్రాస్‌రోడ్‌లోని ఓ వెంచర్‌లో జనసేవాదళ్ మూడవ దశ శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. తొలుత అక్కడ ఏర్పాటు చేసిన అరుణపతాకాన్ని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భాగం మాట్లాడుతూ...జనసేవదళ్ శిక్షణ శిబిరం వల్ల సేవాభావం పెరుగుతుందన్నారు. సమాజానికి సేవ చేయాలనే భావన యువతలో బలపడుతుందన్నారు. అంతే కాకుండా నాయకత్వ లక్షణాలు అలవాడతాయని, బృందాన్ని నడిపించే బాధ్యత వస్తుందన్నారు. విపత్కర పరస్థితుల్లో

మిగతా 2లో..

# కాంగ్రెస్‌తోనే దేశానికి రక్ష

(మొదటిపేజీ తరువాయి)

రాజకీయ లబ్ధి కోసం విభజన దేశ సమగ్రతకు నష్టం చేకూరుస్తుందన్నారు. మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసే కుట్రలో భాగంగానే కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని విక్రమార్క ఆరోపించారు. పేదల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని కాంగ్రెస్ పార్టీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని తీసుకు వచ్చిందని ఆయన తెలిపారు. దేశ సంపద, వనరులను కార్పోరేట్ వ్యవస్థకు, వ్యక్తులకు పంచడానికి బిజెపి ప్రయత్నిస్తుందని ఆ క్రమంలోనే జాతీయ ఉపాధి హామీ పథకాన్ని కనుమరుగు చేసే కుట్ర చేస్తుందన్నారు. గొప్ప ఆశయంతో అప్పుడే లక్ష కోట్ల బడ్జెట్‌ను కాంగ్రెస్ కేటాయించిందని విక్రమార్క గుర్తు చేశారు. మహాత్మ గాంధీని యావత్ జాతి జాతిపితగా కొలుస్తుంటే అప్పుడు ఆర్ఎస్ఎస్ భౌతికంగా గాంధీని దూరం చేసిందని ఇప్పుడు బిజెపి గాంధీ పేరు లేకుండా చేస్తుందని ఆయన తెలిపారు. జాతీయ ఉపాధి హామీ పథకం కొనసాగింపు బిజెపి కుట్రలకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గ్రామ గ్రామాన పోరాటాలు నిర్వహిస్తామని విక్రమార్క తెలిపారు. ఈ దేశానికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలు చేసిన సేవలను ప్రజలకు వివరించేందుకు జనవరి 26న కాంగ్రెస్ జెండా పండుగను నిర్వహించాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ప్రతి ఇంటి పైన కాంగ్రెస్ జెండాను ఎగురవేయడంతో పాటు ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ కండువాలు ధరించాలని విక్రమార్క సూచించారు. సమాజ మార్పుకు పునాదులు వేయడంతో పాటు అసమానతలను తొలగించి లౌకికవాదం, అంటరానితనం, మహిళా సాధికారత, ప్రతి పౌరునికి ఓటు హక్కు మొదలైన వాటిని కాంగ్రెస్ పార్టీ సాధించిందని ఆయన వివరించారు. నవోదయ విద్యాలయాలు, ఆర్టిఐ చట్టం, శాస్త్ర సాంకేతిక రంగాలలో పురోభివృద్ధి అన్ని కాంగ్రెస్‌తోనే సాధ్యమయ్యాయన్నారు. మీడియా సమావేశంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు, మాజీ శాసన సభ్యులు కొండబాల కోటేశ్వరరావు, నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాగండ్ల దీపక్‌చౌదరి, పంచాయతీరాజ్ సంఘటన్ బాధ్యులు సుభాష్ ఎక్కర, వడ్డెబోయిన నర్సింహారావు, దొబ్బల సౌజన్య తదితరులు పాల్గొన్నారు.



# నేటి నుంచి సభాపర్వం

(మొదటిపేజీ తరువాయి)

పదవులు కొత్త సంవత్సరంలో పూర్తి కానున్నాయి. ఫిబ్రవరి మాసంలో మున్సిపల్, కార్పోరేషన్ ఎన్నికలను నిర్వహించాలని భావిస్తున్న ప్రభుత్వం అందుకు అనుగుణంగా కీలక నిర్ణయాలను తీసుకునే అవకాశం ఉంది. ఇదే సమయంలో ప్రజా సమస్యలు ముఖ్యంగా రైతు భరోసా, పింఛన్ల పెంపు, ఇందిరమ్మ ఇండ్లు, ప్రభుత్వ రంగంలో ఖాళీల భర్తీపై చర్చ జరిగే అవకాశం ఉంది.

# సత్తుపల్లి కీర్తిని పెంచేలా పని చేద్దాం





(మొదటిపేజీ తరువాయి)

తెలిపారు. జనవరి తర్వాత 34 నిమిషాలలో గ్రీన్ ఫీల్డ్ హైవే ద్వారా ఖమ్మంకు చేరుకుంటామన్నారు. ఆంధ్ర ప్రాంతానికి సరిహద్దుగా సత్తుపల్లి ఉందని, అన్ని మండలాలకు దగ్గరలో ఉండేటట్లు సెంటర్ పాయింట్ చూసి కల్లూరు డివిజన్ చేసినట్లు మంత్రి తెలిపారు. గ్రామపంచాయతీ ఆదాయాలు పెంచుకొని గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవాలని మంత్రి సూచించారు. సత్తుపల్లి ప్రాంతానికి పూర్వం నుంచి మంచి పేరు ఉందని ఆ పేరును కాపాడుకోవాలని, నిబద్ధతతో రాజకీయాల్లో పని చేస్తే ఎక్కువ కాలం మనుగడ ఉంటుందని, రాజకీయాల్లో క్యారెక్టర్ దెబ్బ తింటే ఎంత డబ్బు ఉన్న ఓడిపోతామని మంత్రి తెలిపారు. ప్రతి గ్రామపంచాయతీలో మధుమోహన్ రెడ్డి లాంటి మంచి మనుషులుంటే గ్రామాల రూపురేఖలు మారటమే కాకుండా, యువత కూడా అటువంటి వారిని ఆదర్శంగా తీసుకొని ఉన్నత శిఖరాలకు చేరుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో గంగారం, రామ గోవిందాపురం పంచాయతీ సర్పంచిలు రేవతి, మౌనిక రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు డా.మట్టా దయానంద్ విజయ్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్, మాజీ వైస్ ఎంపీపీ దాసరి చిట్టి నాయన, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ తోట సుజల రాణి , సీనియర్ నాయకులు చల్లగుళ్ళ నరసింహారావు, కమల్ పాషా, దొడ్డా శ్రీనివాసరావు, కోలగట్ల చెన్నారావు, కావేటి అప్పారావు, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఏసీపీ వసుంధర యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# యువతే దేశానికి వెన్నముక

(మొదటిపేజీ తరువాయి)



ప్రయోజనకర నిర్ణయాలు తీసుకోవడంలో దృఢ సంకల్పం కలుగుతుందన్నారు. జీవిత ఎదుగుదులకు సోపానాలైన క్రమశిక్షణ, సమయ పాలన, నియమాలు పాటించడం సమయానికి పనిచేయడం అలవాటు అవుతుందన్నారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రమాదాలు, రక్తదానం సహాయక చర్యలలో ఎలా స్పందించాలో తెలుస్తుందన్నారు. శారీరక మానసిక బలం, వ్యాయామాలు, ఆటలు, ఆరోగ్యం మెరుగుపుతుందన్నారు. సమాజంపై అవగాహన ప్రజా సమస్యలు హక్కులు, బాధ్యతలపై అవగాహణ కలుగుతుందన్నారు. ఆత్మవిశ్వాసం పెరగడంతో పాటు మాట్లాడే నైపుణ్యం ప్రజల ముందు చర్చించే ధైర్యం వస్తుందన్నారు. అలాగే మంచి పౌరులుగా మారే అవకాశం దేశభక్తి సామాజిక బాధ్యత పెరుగుతుందన్నారు. జనసేవాదళ్ శిక్షణ శిబిరం వ్యక్తిని క్రమశిక్షణ గల సేవల భావంతో కూడిన మంచి పౌరుడిగా తయారు చేస్తుందన్నారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేస్ మాట్లాడుతూ...జనభాలో సగానికి పైగా కలిగిన యువతను పాలకవర్గాల తీరుతో నైరాశ్యానికి గురవుతుందన్నారు. ఉపాధి, ఉద్యోగల కల్పనలో పాలకులు విఫలం కావడంతో యువశక్తి నిర్వీర్యమవుతుందన్నారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితులలో యువత చైన్యవంతమైన ఆలోచనలతో రాజకీయాల్లోకి రావాలని వామపక్ష ప్రజాతంత్ర, లౌకిక శక్తులకు మద్దతుగా నిలవాల్సి ఉందన్నారు. నిరుద్యోగం పెరిగిన నేపథ్యంలో పాలకులు కర్మ సిద్ధాంతాన్ని బోధిస్తూ పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. సుదీర్ఘ కాలం పోరాటాలతో అనేక హక్కులను, సంక్షేమ పథకాలను సాధించిన భారత కమ్యూనిస్టు పార్టీ శత వార్షికోత్సవ ముగింపు ఉత్సవాలను జనవరి 18న ఖమ్మంలో జరగనున్నాయన్నారు. ఈ సందర్భంగా 5వేల మంది యువకులకు జన సేవాదళ్ శిక్షణ ఇస్తున్నామన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ చరిత్రను నేటి తరానికి తెలియజేస్తూ సమస్యలపై జరిగే పోరాటాలకు సంబంధించి కార్యోన్ముఖులను చేయడమే లక్ష్యంగా శతాబ్ది ఉత్సవాలను నిర్వహిస్తున్నామన్నారు. జనసేవాదళ్ రాష్ట్ర కన్వీనర్ పంజాల ఐలయ్య ఇన్స్పెక్టర్‌గా శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సిద్ధినేని కర్ణకుమార్, ఐఎల్ జాతీయ సమితి సభ్యులు ఓరుగంటి శేషగిరి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మిడకంటి చిన్న వెంకట్‌రెడ్డి, సిపిఐ జిల్లా సమితి సభ్యులు చెరుకుపల్లి భాస్కర్, వెంపటి సురేందర్, మండల సమితి సభ్యులు దండి రంగారావు, వెన్నం భాస్కర్, మున్సిపాలిటీ సిపిఐ డివిజన్ సెక్రటరీలు వెంపటి రాము, లగిశెట్టి రమేష్, బియ్యాల రాజు, యువజన సంఘం సభ్యులు గణపారపు ఉపేందర్, సభ్యులు పాల్గొన్నారు.

## ఇస్కఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా రమణ, శరత్

**ప్రజాపక్షం/ ఖమ్మం :** ఇండియన్ సొసైటీ ఫర్ కల్చరల్ కో ఆపరేషన్ అండ్ ఫ్రెండ్‌షిప్ (ఇస్కఫ్) ఖమ్మం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా ఎస్‌వి రమణ, కొల్లికొండ శరత్‌బాబు లు ఎన్నికయ్యారు. ఖమ్మం జిల్లా ఇస్కఫ్ సదస్సులో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కోశాధికారిగా కనపర్తి వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా పమ్మి రవి, పరిశ పుల్లయ్య, సామినేని సురేష్, కార్యదర్శులుగా నంద్యాల నాగేశ్వరరావు, పెదమాళ్ల సత్యనారాయణ, గర్జన లు ఎన్నికయ్యారు.




**ఇస్కఫ్ రాష్ట్ర రెండవ మహాసభను జయప్రదం చేయండి :**

ఇస్కఫ్ రాష్ట్ర రెండవ మహాసభ జనవరి రెండవ తేదీన హైదరాబాద్‌లో జరగనున్నాయని ఈ మహాసభలను జయప్రదం చేయాలని ఖమ్మం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్‌వి రమణ, కొల్లికొండ శరత్‌బాబు లు ఎన్నికయ్యారు. సాంస్కృతి సాంప్రదాయాలను కాపాడటానికి, విలువలను పెంచడానికి కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు.

# ముక్కోటికి సర్వం సిద్ధం

**ప్రజాపక్షం/భద్రాచలం :** దక్షిణ అయోధ్య భద్రాద్రిలో మరో అతిపెద్ద ఉత్సవం ముక్కోటి ఏకాదశి. ఈ ఉత్సవానికి భద్రాద్రిపుణ్యక్షేత్రం సర్వం సిద్ధమైంది. ఇప్పటికే అన్ని ఏర్పాట్లుపూర్తి చేశారు. పెద్ద ఎత్తున భక్తులు ఉత్సవానికి తరలివచ్చే అవకాశం ఉండటంతో భక్తులకు ఇబ్బంది తలెత్తకుండా కలెక్టర్ జితేష్ వి పాటిల్ నేతృత్వంలో చర్యలు తీసుకున్నారు. ముక్కోటిని పురస్కరించుకుని రామాలయ పరిసర ప్రాంతాలు దేదీప్యమానంగా వెలుగులు జిమ్ముతున్నాయి. ఆలయ గాలిగోపురంతో పాటు చుట్టు ప్రాకారాలకు విద్యుత్ దీపాలను అలంకరించారు. గోదావరి నది పాత వంతెనపై కూడా సారపాక సరిహద్దు వరకు రంగురంగుల లైట్లు అమర్చడంతో పట్టణంలో పండుగ శోభ ఉట్టి పడుతోంది. ఉత్సవాల్లో భాగంగా స్వామివారు 9వరోజు శ్రీ కృష్ణావతారంలో దర్శనమిచ్చారు.



**తెప్పోత్సవం :** గోదావరి తీరంలో సీతా సమేతుడైన రామయ్య జల విహారం చేస్తూ కనుల విందు కలగించే కార్యక్రమం తెప్పోత్సవం. ఇందు కోసం ఇప్పటికే హంస వాహనాన్ని సిద్ధం చేసిన అధికారులు అధికారికంగా ట్రైల్ రన్ నిర్వహించారు. తొలినాళ్లలో ఇక్కడ తెప్పలో స్వామివారికి తెప్పోత్సవం జరిపించే వారు. క్రమంగా 1971 నుండి లాంఛీని ఏర్పాటు చేసి తెప్పోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. 1995 సం.లో తొలిసారిగా శ్రీరాములు లాంచీలో తెప్పోత్సవం మొదలు పెట్టారు. అప్పటి నుండి ఇప్పటి వరకు అదే శ్రీరాములు లాంటీ స్వామి వారి జల విహారానికి ముక్కోటికి ముందు రోజు హంస వాహనంగా మారుతుంది. నేడు జరిగే తెప్పోత్సవం కూడా శ్రీరాములు లాంచీలోనే జరగనుంది. ఇందు కోసం నదీ తీరంలో అన్ని ఏర్పాట్లు చేయగా, భక్తులువీక్షించేందుకు ప్రత్యేక వేదికను సిద్ధం చేస్తున్నారు. పట్టణంతో పాటు పలు ప్రాంతాల నుండి స్వామివారి తెప్పోత్సవ వేడుకను తిలకించేందుకు పెద్దఎత్తున భక్తులు తరలివచ్చే అవకాశం ఉండటంతో అందుతగిన ఏర్పాట్లను చేశారు. వివిఐపి, విఐపి లతో పాటు ప్రముఖులు సైతం వచ్చే అవకాశం ఉండటంతో ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు.

**నేడు ఉత్తర ద్వారా దర్శనం :** భద్రాచలం రామాలయం వేదికగా స్వామివారు మంగళవారం ఉత్తర ద్వారం నుండి భక్తులకు దర్శనమివ్వనున్నారు. జయజయ ధ్వనాలు, మంగళ హారతులు, మంత్రోశ్చరణలతో ఉత్తర ద్వారం భూ లోక వైకుంఠంగా మారనుంది. తెల్లవారుఝామునే ద్వారం వద్దకు భక్తులు చేరుకుంటారు. భక్తులు కనులారా వీక్షిస్తుండగా స్వామివారు ఉత్తర ద్వారంలో దర్శనమిచ్చే తీరుని చూసి తరించిపోతుంటారు.

# జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఎమ్మెల్యేకు వినతి



**ప్రజాపక్షం/వైరా:** జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ప్రెస్‌క్లబ్‌కు స్థలం కేటాయించి భవన నిర్మాణానికి నిధులు కేటాయించాలని కోరుతూ ఆదివారం ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ వినతిపత్రం అందజేశారు. స్పందించిన ఎమ్మెల్యే నాలుగు రోజులు హైదరాబాద్ వెళ్లి వస్తానని రాగానే ప్రెస్‌క్లబ్‌కు స్థలం చూస్తానని, మీరు కోరినట్లు ప్రెస్‌క్లబ్ భవనానికి నిధులు కేటాయిస్తానని హామీ ఇచ్చారు. అంతేగాక ఇళ్ల స్థలాల కోసం లిస్ట్ తయారు చేసి ఇవ్వాలని అన్నారు. ఇళ్ల స్థలాల కోసం స్థల సేకరణ, కేటాయింపుకు ఆదేశించినా, రెవిన్యూ అధికారులు చేసిన నిర్లక్ష్యం కూడా ఆలస్యానికి కారణం అన్నారు. ఏమైనా ఈ రోజు జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో న్యాయమైన కోర్కెలతో ముందుకు రావడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు పారుపల్లి కృష్ణారావు, మేడా సూర్యప్రసాద్, సూతకాని ప్రేమ్‌చంద్, పులి కృష్ణార్జున్‌రావు, గొల్లమందల విజయ్, భూక్యా శ్రీను, నందిగామ మనోహర్, వెన్నపూస వీరారెడ్డి, ఆది శ్రీకాంత్, సత్తెనపల్లి లక్ష్మాచారి, ధర్మపురి రవితేజ, మామిళ్లపల్లి విజయ్, గొల్లమందల బాబు, మోదుగు వినోద్, నల్లమోతు శ్రీనివాసరావు, రేచర్ల నాగరాజు, గుండ్ల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# రూరల్ మండలం నుంచి భారీ జన సమీకరణ

**-వినూత్న రీతిలో శతాబ్ది ముగింపు సభ ప్రచారం**
**-రాష్ట్ర కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ మౌలానా**




**ప్రజాపక్షం/ ఖమ్మం :** ఖమ్మం రూరల్ మండలం నుంచి జనవరి 18న జరిగే సభకు భారీ జన సమీకరణ చేయాలని సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ మహ్మద్ మౌలానా కోరారు. ప్రతి గ్రామం నుంచి ప్రత్యేక వాహనాల్లో సభకు తరలి వచ్చేలా ఏర్పాట్లు చేయాలన్నారు. ఖమ్మం రూరల్ మండల సమితి సమావేశం ఆదివారం స్థానిక గిరిప్రసాద్ భవన్‌లో జరిగింది. మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మౌలానా మాట్లాడుతూ జనవరి 18న జరిగే సభకు ఒక గొప్ప విశిష్టత ఉందని భారతదేశంలో ఏ అధికారం లేకుండా వందేళ్ల పాటు ప్రజల పక్షాన పనిచేసిన ఏకైక పార్టీ సిపిఐ మాత్రమేనన్నారు. నాటి స్వాతంత్ర్య ఉద్యమంలోనూ, ఆ తర్వాత స్వతంత్ర భారతదేశంలోనూ అనేక నిర్బంధాలను ఎదుర్కొని అనేక త్యాగాలు చేసినటువంటి పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని ఏ రాజకీయ పార్టీకి లేని ఒక గొప్ప చారిత్రిక పోరాట నేపథ్యం సిపిఐకి ఉందన్నారు. బ్రిటిష్ ప్రభుత్వం అనేక కుట్ర కేసులను నమోదు చేశారని వేల మంది కమ్యూనిస్టు కార్యకర్తలను జైళ్ల పాలు చేశారని అదే పంథాను భారతదేశ పాలకులు సైతం కొనసాగించారన్నారు. కమ్యూనిస్టుల త్యాగాలు లేకుంటే భారతదేశపు నడిబొడ్డున తెలంగాణ మరో కశ్మీర్‌లా రగులుతూనే ఉండేదని మౌలానా తెలిపారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో నాలుగున్నర వేల మంది అమరులయ్యారని ఆ పోరాటం తెలంగాణ ప్రజల జీవనగతిని మార్చివేసిందన్నారు. భారతదేశం ఒక సంక్లిష్ట స్థితిని ఎదుర్కొంటుందని నేటి యువతకు గత పోరాట నేపథ్యాన్ని వివరించి భవిష్యత్తు మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా జరిగే పోరాటాలకు యువతను కార్యోన్ముఖులను చేయాలన్నారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర సమితి సభ్యులు సిద్దినేని కర్ణకుమార్, అజ్మీర రామ్మూర్తి , జిల్లా కార్యవర్గ సభ్యులు పుచ్చకాయల కమలాకర్, నాయకులు ఉన్నం రంగారావు తదితరులు పాల్గొన్నారు.

# మేడారం జాతరకు 244 ప్రత్యేక బస్సులు

**-ఖమ్మం రీజినల్ మేనేజర్ ఎ. సరిరామ్**



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** మేడారం సమ్మక్క, సారలమ్మ జాతరకు ఖమ్మం రీజియన్ పరిధిలో 10 జాతర పాయింట్ల నుండి 244 ఆర్టిసి ప్రత్యేక బస్సులను నడపనున్నట్లు ఖమ్మం రీజినల్ మేనేజర్ ఎ. సరిరామ్ ఆదివారం తెలిపారు. ఈ ప్రత్యేక బస్సులు 2026 జనవరి 25 నుంచి 31 వరకు నడపనున్నట్లు ఆయన తెలిపారు. ఆసియాలోనే అతి పెద్ద జాతరైన సమ్మక్క సారలమ్మ జాతర 2026 జనవరిలో జరగనుందని ఇందుకు సంబంధించి ఖమ్మం రీజియన్ పరిధిలోని డిపో మేనేజర్లు, సూపర్ వైజర్లతో సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. భక్తుల సౌకర్యార్థం ఆర్టిసి ప్రత్యేక బస్సులు నడిపేందుకు తగు చర్యలు తీసుకుంటున్నామన్నారు. గత జాతర అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఈ ఏడాది జాతరకు అవసరమైన ప్రణాళికలు రూపొందించామన్నారు. 2024లో మేడారం జాతరకు మొత్తం 2,36,909 భక్తులు ఆర్టిసి సేవలను సద్వినియోగం చేసుకోవడం జరిగిందన్నారు. మహాలక్ష్మి పథకం నేపథ్యంలో అధిక సంఖ్యలో భక్తులు ఆర్టిసి సేవలను ఉపయోగించుకునే అవకాశం ఉన్నందున ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా ఎటువంటి అసౌకర్యం కలుగకుండా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఖమ్మం డిపో తరుపున ఖమ్మం పాయింట్ నుంచి 10 బస్సులు, ఇల్లందు పాయింట్ నుంచి 41 బస్సులు, సత్తుపల్లి డిపో తరుపున ఏటూరు నాగారం పాయింట్ నుంచి 17, చర్ల పాయింట్ నుంచి మూడు బస్సులు, వెంకటాపురం పాయింట్ నుంచి ఆరు బస్సులు, భద్రాచలం డిపో తరుపున భద్రాచలం పాయింట్ నుంచి 21 బస్సులు, పాల్వంచ పాయింట్ నుంచి 15 బస్సులు, కొత్తగూడెం డిపో తరుపున కొత్తగూడెం పాయింట్ నుంచి 110బస్సులు, మణుగూరు డిపో తరుపున మణుగూరు పాయింట్ నుంచి 16 బస్సులు, మంగపేట పాయింట్ నుంచి ఐదు బస్సులు మొత్తం 244 బస్సులు మేడారం జాతరకు నడపనున్నట్లు ఆర్ఎం తెలిపారు. భక్తులు ఆర్టిసి బస్సు సేవలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# కాంగ్రెస్ కార్యాలయంలో ఆవిర్భావ దినోత్సవం



**ప్రజాపక్షం/వైరా:** వైరా మండలం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు అఖిల భారత కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, పిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు, మాజీ మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శీలం వెంకటనర్సిరెడ్డి మాట్లాడుతూ భారత జాతీయ కాంగ్రెస్ పార్టీని ఏవో.హుమే, మాజీ బ్రిటీష్ అధికారి 1885 డిసెంబర్25న స్థాపన చేయాల్సి ఉంది కాని ప్లేగు వ్యాధి కారణంగా డిసెంబర్28న స్థాపించబడింది. భారతదేశ స్వాతంత్ర్యం కోసం పార్టీలో ఎందరో మహానుభావులు శ్రమించారు. అనేక మంది ఇందులో సభ్యులుగా ఉండి దేశానికి ఎంతో సేవ చేశారన్నారు. ఈ కార్యక్రమంలో నారపునేనిపల్లి సర్పంచ్ శీలం చంద్రశేఖర్‌రెడ్డి, ఖానాపురం సర్పంచ్ భూక్యా బాలాజి, రాంపూడి రోశయ్య, పాలేటి నర్సింహారావు, వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పమ్మి అశోక్, బత్తుల శ్రీను, చెరుకూరి కిరణ్, వీరంశెట్టి సీతారాములు, వాంకుడోతు బీక్యా, మిట్టపల్లి శ్రీను, దురిశెట్టి నర్సింహారావు, మాజీ కౌన్సిలర్ గుడిపూడి నరేష్, ఏదునూరి శ్రీను(బుజ్జి), పెద్దప్రోలు లక్ష్మయ్య, దార్న రాజశేఖర్, సయ్యద్ అన్వర్, రేచర్ల రాముడు, ముత్యాల కోటి, తోటకూర గోపి, కంభంపాటి సత్యనారాయణ, పోటు మధు, బుడిగి వెంకన్న, మోరు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి సహకరించండి

**ఎమ్మెల్యే రాందాస్‌నాయక్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన సిరిపురం సర్పంచ్**

**ప్రజాపక్షం/వైరా:** ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్‌ను ఆదివారం వైరా మండలం సిరిపురం గ్రామ సర్పంచ్ శెట్టిపల్లి శ్రీనివాసరావు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా సిరిపురం గ్రామ అభివృద్ధికి సహకరించాలని సర్పంచ్ శెట్టిపల్లి శ్రీనివాసరావు ఎమ్మెల్యేను కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానని, ప్రతి గ్రామపంచాయతీని అభివృద్ధిలో ముందుకు నడుపుతానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, మార్కెట్ చైర్మన్ బోళ్ళ గంగారావు, మండల అధ్యక్షుడు శీలం వెంకటనర్సిరెడ్డి, బిఆర్‌ఎస్ నాయకులు కామినేని శ్రీనివాసరావు, పర్చూరి రామారావు, అయినాల కనకరత్నం పాల్గొన్నారు.



# జనవరి నాలుగున అండర్ 12 చెస్ పోటీలు



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** తెలంగాణ చెస్ అసోసియేషన్ సహకారంతో ఖమ్మం జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జనవరి నాలుగున ఖమ్మంలో ఓపెన్ అండర్ 12 చెస్ పోటీలను నిర్వహిస్తున్నట్లు నిర్వహకులు టి. వీరన్న తెలిపారు. ఖమ్మం ఇల్లందు రోడ్డులో గల హరిత గార్డెన్స్ కళ్యాణ మండపంలో ఈ పోటీలు జరుగుతాయని ఆయన తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనే వారికి రూ. 33,100 నగదుతో పాటు ట్రోఫీలు, ప్రశంస పత్రాలతో పాటు బహుమతులను అందజేయనున్నట్లు తెలిపారు. ఈ పోటీలకు సంబంధించి మరిన్ని వివరాలకు 8328102378, 9491357631 నెంబర్లను సంప్రదించాలని ఆయన కోరారు. ఈ పోటీలకు సంబంధించిన పోస్టర్‌ను ఆదివారం మాజీ శాసన సభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బెల్లం వేణుగోపాల్, ఉన్నం బ్రహ్మయ్య, ఇంటూరి శేఖర్, గద్దల నాగేశ్వరరావు, ప్రభాకర్, మేదరమెట్ల శ్రీనివాసరావు, తొండల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకాన్ని కాపాడుకోవాలి



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** ఉపాధి హామీ పథకాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, ఉపాధి హామీ పథకం రద్దుకు కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కుట్రలను పోరాటటాలతో తిప్పికొడదామని పిలుపునిచ్చారు బికేఎంయు జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి దండు ఆదినారాయణ. మండల పరిదిలోని బేతపల్లిలో ఉపాధి కూలీల సమావేశం ఆదివారం జరిగింది. ఈ సమావేశంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం (బికేఎంయు) ఖమ్మం జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి దండు ఆదినారాయణ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయడానికి కుట్ర చేస్తోందని ఆరోపించారు. కమ్యూనిస్టు పార్టీ సహకారంతో సాధించుకున్న ఈ ఉపాధి హామీ పథకాన్ని కాపాడుకోవాలంటే కూలీలందరూ ఐక్యంగా పోరాటానికి సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీలు పుల్లమ్మ, రాధమ్మ, లక్ష్మి , వెంకటరమణ, పద్మ, సత్యవతి, లలిత, సుభద్ర, రవళి, శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# చిన్నగోపతిలో మెగా హెల్త్ క్యాంప్



**ప్రజాపక్షం/కొణిజర్ల :** మండల పరిదిలోని చిన్నగోపతిలో ఖమ్మం సురక్ష హాస్పిటల్ వైరా తమ్మిశెట్టి హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆదివారం మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించి 215 మంది ప్రజల ఆనారోగ్యాలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సురక్ష హాస్పిటల్ డైరెక్టర్ ఎండి జనరల్ ఫిజిషియన్ డాక్టర్ రుద్ర గౌతమ్ డాక్టర్ తమ్మిశెట్టి మహేశ్వరరావు మాట్లాడుతు పేద ప్రజల అనారోగ్యాలకు వైద్య సేవలు అందించే లక్ష్యంగా సంకల్పంతోని తోడ్పడి ఉంటామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ న్యూరో సర్జన్ రామకృష్ణారెడ్డి, డాక్టర్ అప్పిరెడ్డి, డాక్టర్ త్రిశాలి, గ్రామసర్పంచ్ సవళ్ల నాగేశ్వరరావు, ఉపసర్పంచ్ తమ్మిశెట్టి విజయలక్ష్మి , మాజీ జెడ్పీటిసి సబ్యులు దొండపాటి రమేష్, రైతుసంఘం జిల్లా కార్యదర్శి తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, సామాజిక కార్యకర్త దునుకు వేలాద్రి, రైతుసంఘం మండల అధ్యక్షుడు దేరంగుల లక్ష్మయ్య, పొట్లపల్లి వెంటేశ్వర్లు, మాజీ సర్పంచ్ పొట్లపల్లి శ్రీనివాసరావు, సురక్ష హాస్పిటల్ స్టాప్ వెంకటేష్‌తేజ, సందీప్, చందు, ఉమామమత, రేష్మ, రజని, తమ్మిశెట్టి ఉపేందర్, గొడ్డుగొర్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ వందేళ్ల మహాసభకు తరలిరండి



**ప్రజాపక్షం/కొణిజర్ల :** కేంద్రంలో బిజేపి నరేంద్రమోడి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటినుంచి వ్యవసాయరంగాన్ని దివాళా తీసేందుకు చేస్తున్న కుట్రలను తిప్పికొట్టేందుకు జనవరి 18 న ఖమ్మంలో జరిగే సిపిఐ 100 శతవసంతాల మహా బహరంగ సభను కార్మిక కర్షకులు పెద్ద ఎత్తున వాడవాడలా కదిలి జయప్రదం చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతుసంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్, రైతుసంఘం జిల్లా కార్యదర్శి తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ఆదివారం చిన్నగోపతి గ్రామంలో రైతుసంఘం మండల అధ్యక్షుడు దేరంగుల లక్ష్మయ్య అధ్యక్షతన జరిగిన రైతుసంఘం సమాశేంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఎరువుల ధరలు భయంకరంగా పెంచి యూరియా కొరత సృష్టించారని వ్యవసాయంలో రైతులు కోలుకోలేని విధంగా ప్రధానమంత్రి నరేంద్రమోడి ప్రభుత్వానికి బుద్ధిచెప్పేందుకు రైతులు ఐక్యంగా పోరాడాలని తెలిపారు. ఈకార్యక్రమంలో రైతుసంఘం నాయకులు పొట్లపల్లి వెంకటేశ్వర్లు, గొడ్డుగొర్ల శ్రీనివాస్, తమ్మిశెట్టి ఉపేందర్, కోలా ఆదాం, పందిళ్ల నాగరాజు, బండారు కొరివీరు, ఆలూరి భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## గోవర్ధన చారికి నివాళి




**ప్రజాపక్షం/అశ్వాపురం:** ఆంధ్రప్రభ రిపోర్టర్ గోవర్ధన చారి దశ దిన కర్మకు హాజరై అశ్వాపురం మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా అధ్యక్షులు కోడి అమరేందర్ యా దవ్ సుమారుగా 30 సంవత్సరాలు ఒకే పత్రికలో ఉంటూ సమాజానికి తన కలం తో ఎన్నో మంచి పనులు చేసిన వ్యక్తి, అన్ని రాజకీయ పార్టీలతో అధికారులతో మమేకమై చక్కగా మెలిగిన వ్యక్తి గోవర్ధన చారి అని వారి ఆకస్మిక మరణం మొండికుంట గ్రామాన్ని గ్రామంలోని ప్రజలను ఒకింత బాధను మిగిల్చిందని వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నామని అన్నారు. ఈకార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మర్రి మల్లారెడ్డి, సీనియర్ నాయకులు కాసరబాధ శ్రీను, గ్రామ శాఖ అధ్యక్షులు పాటి మన్మధరెడ్డి, మల్లెలమడుగు గ్రామ పంచాయితీ ఉపసర్పంచ్ గాడిద మహేష్, బిసి సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ శివారపు, దాసరి వెంకటేశ్వర్లు, డాక్టర్ బాబు, మందా హుసేన్, కుందూరు వీరారెడ్డి, మాల మహానాడు నాయకులు కాల్వ సాంసన్, మేకల భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్ర



**ప్రజాపక్షం/బూర్గంపాడు:** గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే విధంగా కేంద్రం నిర్ణయం తీసుకున్నదని బూర్గంపాడు మాజీ సొసైటీ ఛైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసి గాంధీ పేరును తొలగించడాన్ని నిరసిస్తూ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గాంధీ చిత్రపటంతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో ఉద్యమాల ఫలితంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న ఉపాధి హామీ పథకాన్ని నీరు గార్చడంతో పాటు అమలు బాధ్యతల నుండి తప్పికునేందుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కుట్ర చేస్తోందని అన్నారు. యుపిఎ హయాంలోని ఎంజిఎన్ఆర్ఇజిఎ కేవలం ఒక పని కార్యక్రమం మాత్రమే కాదని, ప్రపంచ వ్యాప్తంగా ప్రశంసలు పొందిన ఒక అభివృద్ధి నమూనా అని తెలిపారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దుగ్గెంపూడి కృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ భజన సతీష్ కుమార్, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు మహమ్మద్ ఖాన్, పినపాక నియోజకవర్గ మహిళా బి బ్లాక్ అధ్యక్షురాలు బర్ల నాగమణి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు భజన ప్రసాద్, పోతిరెడ్డి శ్రీనివాసరెడ్డి, బూర్గంపాడు ఉపసర్పంచ్ గుండె వెంకన్న, మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పూలపెల్లి సుధాకర్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## హామీలను నెరవేర్చడమే కాంగ్రెస్ లక్ష్యం



**ప్రజాపక్షం/చంద్రుగొండ:** ఇచ్చిన హామీలను నెరవేర్చడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని చంద్రుగొండ గ్రామ శాఖ అధ్యక్షులు తుమ్మలపల్లి సురేష్ అన్నారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవాన్ని చంద్రుగొండ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామ శాఖ అధ్యక్షులు తుమ్మలపల్లి సురేష్, ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి, మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి, పార్టీ జెండాను ఎగరవేశారు. ఈకార్యక్రమంలో జిల్లా రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు, మాజీ జెడ్పిటిసి అంకిరెడ్డి కృష్ణారెడ్డి, జిల్లా నాయకులు మాలోత్ బోజ్యానాయక్, చంద్రుగొండ సర్పంచ్ ఇస్లావత్ రుక్మిణి, జిల్లా నాయకులు ఉప్పతల ఏడుకొండలు, కేసర్ కిరణ్‌కుమార్‌రెడ్డి, అశ్వారావుపేట నియోజకవర్గ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి ఫజిల్ బక్ష్, 9వ వార్డు సభ్యులు బుంగ శ్రీనివాసరావు, మూడో వార్డు సభ్యులు ఇమ్రాన్ పాష, నాలుగో వార్డు సభ్యులు గరిక మహాలక్ష్మయ్య, నిమ్మగడ్డ శ్రీను, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు అన్వర్ హుస్సేన్, చాపలమడుగు మనోహర్, చాపలమడుగు లక్ష్మణ్‌రావు, చాపలమడుగు ప్రసాద్, కడియాల పుల్లయ్య, షబ్బీర్ పాల్గొన్నారు.

## సీనియర్ కాంగ్రెస్ నాయకులు గాదే పాపిరెడ్డి మృతి

**ప్రజాపక్షం/ బోనకల్ :** మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు గాదే పాపిరెడ్డి(80) ఆదివారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాపిరెడ్డి ఆకస్మిక మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ సంతాపం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ భావజలాలు కలిగిన పాపిరెడ్డి అకాల మృతి పార్టీకి తీరని లోటన్నారు. బ్రాహ్మణపల్లి గ్రామ సర్పంచ్ కనకధారా, ఉపసర్పంచ్ ఏలూరు రమేష్, గ్రామ అధ్యక్షులు పెద్దపోలు సైదులు, గ్రామ పెద్దలు నరోత్తంరెడ్డి ,గంగసాని రాఘవరావు తదితరులు ఆయన పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబసభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## ఆడపిల్లలకు అండగా ఇందిరమ్మ ప్రభుత్వం

### -ఎమ్మెల్యే రాందాస్‌నాయక్





**ప్రజాపక్షం/వైరా:** వైరాలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 185 మంది నిరుపేద లబ్దిదారులకు రూ.1.85కోట్ల కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ మాట్లాడుతూ ఆడపిల్లలకు అండగా ఇందిరమ్మ ప్రభుత్వం ఉందని రాష్ట్రంలో పెద్ద ఎత్తున కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ప్రభుత్వం వృద్ధులకు పెన్షన్లు, ఉచిత విద్యుత్, ఉచిత బస్సు సౌకర్యం రైతులకు రుణమాఫీ, రైతుబంధు, మహిళలకు వడ్డీ లేని రుణాలను అందించారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను నిరుపేదలకు మధ్యతరగతి ప్రజలకు అందించడం వలన గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులను గెలిపించారని అన్నారు. గెలిచిన సర్పంచ్‌లు రాజకీయాలకతీతంగా గ్రామాలను అభివృద్ధి చేయాలని కోరారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాలను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సురేష్‌బాబు, వెంకటాపురం రాము, పలువురు ప్రభుత్వ అధికారులు, పిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు, రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, మార్కెట్ చైర్మన్ బోళ్ళ గంగారావు, మండల, పట్టణ అధ్యక్షులు శీలం వెంకటనర్సిరెడ్డి, ఏదునూరి సీతారాములు, విప్పలమడక సర్పంచ్ మేడా హేమీయ చక్రపాణి, తాటిపూడి సర్పంచ్ జవ్వాజి అశ్విని, నారపునేనిపల్లి సర్పంచ్ శీలం చంద్రశేఖర్‌రెడ్డి, ఏన్కూరు మండల అధ్యక్షులు స్వర్ణ నరేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాంపూడి రోశయ్య, పమ్మి అశోక్, దార్న రాజశేఖర్, జవ్వాజి నాగరాజు, వీరంశెట్టి సీతారాములు, తాటిపూడి ఉప సర్పంచ్ ఇస్మాయిల్, ఏదునూరి శ్రీను(బుజ్జి), బత్తుల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సర్పంచులను అభినందించిన కందాళ

### -సర్పంచ్ ఎన్నికల్లో ఓడిపోయిన అభ్యర్థులు అధైర్యపడొద్దు






**ప్రజాపక్షం/కూసుమంచి:** మండలంలోని చేగొమ్మ గ్రామంలో ఆదివారం ఇటీవల గ్రామ పంచాయితీ ఎన్నికల్లో కూసుమంచి మండలంలో గెలిచిన బిఆర్ఎస్ పార్టీ చెందిన గ్రామ 12 మంది సర్పంచులు, 130 మంది వార్డు మెంబర్లు, 15 మంది ఉపసర్పంచులకు విజయోత్సవ సన్మాన సభ నిర్వహించారు. ఈసందర్భంగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చేగొమ్మ గ్రామంలో నిర్వహించిన భారీ ర్యాలీలో పాలేరు మాజీ ఎంఎల్ఏ కందాళ ఉపేందర్‌రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన విజయోత్సవ సభలో కందాల ఉపేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల్లో ఓడిపోయిన వారు అధైర్యపడకుండా, ఓటమికి గల కారణాలను విశ్లేషించుకోవాలని సూచించారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి కష్టసుఖాల్లో పాలుపంచుకోవాలని పిలుపునిచ్చారు. వచ్చే ఎన్నికల్లో పాలేరు నియోజకవర్గంలో బిఆర్ఎస్ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా పని చేయాలన్నారు. నేను ఎంఎల్ఏగా ఉన్నప్పుడు ఒక్క రోజు కూడా విశ్రమించలేదని, గెలిచినా, ఓడినా ప్రజలనే నా కుటుంబంగా భావించి పని చేస్తున్నానని అన్నారు. కానీ నేటి నాయకులు ప్రజలను దుర్భాషలాడటం సరికాదని, ఓట్లేసి గెలిపించినందుకు ప్రజలు ఎందుకు తిట్లు తినాలో ఆలోచించాలని అన్నారు. పార్టీలకు, కులాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేఆలా చూడాలని సర్పంచ్‌లకు సూచించారు. రాబోయే ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికల్లో బిఆర్ఎస్ మెజార్టీ స్థానాలు కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం గ్రామ సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు మెంబర్లకు సన్మానం నిర్వహించారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ఖమ్మం జిల్లా నాయకులు మల్లిడి వెంకన్న, మాజీ డిసిసిడి సభ్యులు ఇంటూరి శేఖర్‌రావు, కూసుమంచి మండల అధ్యక్షులు వేముల వీరన్న, ప్రధాన కార్యదర్శి ఆసిఫ్ పాషా, నేలకొండపల్లి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఉన్నం బ్రహ్మయ్య, ఖమ్మం రూరల్ మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాలరావు, జిల్లా సీనియర్ నాయకులు జెడ్పిల బాలాజీ నాయక్, మాజీ ఎంపీటీసీ బజ్జూరి రాంరెడ్డి, చేగొమ్మ గ్రామ సర్పంచ్ బత్తుల వీరస్వామి, భూక్య బీఖ్య, కాసాని సైదులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్స్‌కు ఘన సన్మానం



**ప్రజాపక్షం/మణుగూరు:** మాలమహానాడు మండల కమిటీ ఆధ్వర్యంలో అన్ని రాజకీయ పార్టీల నుండి విజయం సాధించిన మాల ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్స్ అందరికి ఘనంగా సన్మానించినట్లు మాలమహానాడు మండల అధ్యక్ష్య, కార్యదర్శులు వేర్పుల నరేష్, బూర్గుల సతీష్ ఒక ప్రకటనలో తెలిపారు. మాలలు అన్నీ రంగాల్లో రాణించినట్లే రాజకీయ రంగంలో కూడా రాణించాలని డా,, బి ఆర్ అంబేద్కర్ అంతిమ ఆశయాల్లో భాగమైన రాజ్యాధికారం ను సాధించాలని పలువురు మాల నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి గౌరవ అధ్యక్షులు మద్దెల భద్రయ్య అధ్యక్ష్య వహించగా, ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పప్పుల జాన్ హాజరయ్యారు. సభాధ్యక్షులు గా బూర్గుల కరుణాకర్ వహించడం జరిగింది. మణుగూరు మండలం లోని గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో గెలుపొందిన వారిన సన్మానించిన మాల మహానాడు సంఘ నేతలు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించి, అదే ప్రాంతంలో జెండా ఆవిష్కరించిన గెలుపొందిన అభ్యర్థులు.మండల అధ్యక్షులు వేర్పుల నరేష్ బర్ల శ్వేతన్, మనోజ్, కాపర్తి సరిత , ప్రవళిక, దామల్ల సురేష్, మాదడి రాజు, మందడి లక్ష్మి ప్రసన్న సన్మానం చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు మండల నాయకులు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ దొడ్డి భద్రయ్య, జంగం మోహన్ రావు, దొడ్డి కృష్ణ,ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పిండిగ వెంకట్, బూర్గుల శేఖర్, బూర్గుల సురేష్,మయ్యా శ్రీనివాస్, బూర్గుల సంజీవ రావు, వేర్పుల కవిత,వేర్పుల శంకర్, పప్పుల ప్రసాద్, కరకపల్లి తిమోతి, వేమూరి రవి, తోట ప్రసాద్, నీలం పార్వతి, పగిడేరు గ్రామ పంచాయతీ మాల మహానాడు అధ్యక్షులు గార బుచ్చి రాములు, గౌరవ అధ్యక్షులు దామల్ల దయాకర్, బేతమళ్ళ సుందర్, బూర్గుల ఉప్పలయ్య, వేర్పుల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి శతాబ్ది సంబుర సందేశం

### -ప్రచార వాహనాన్ని ప్రారంభించిన బాగం









**ప్రజాపక్షం/ ఖమ్మం :** భారత కమ్యూనిస్టు పార్టీ శతాబ్ది ఉత్సవ ముగింపు సంబురాల సందేశాన్ని ఇంటింటికి చేరవేయాలని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు కోరారు. జనవరి 18న జరిగే చారిత్రిక సభకు తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఖమ్మం నగరంలోని ఖానాపురం హవేలి శాఖ ఆధ్వర్యంలో సిపిఐ బహిరంగ సభ ప్రచార వాహనాన్ని హేమంతరావు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా హేమంతరావు మాట్లాడుతూ ఖమ్మం నగరంలో వారం రోజుల పాటు ప్రత్యేక ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఖానాపురం హవేలితో పాటు ఖమ్మం వన్‌టౌన్, టూటౌన్, త్రీటౌన్‌లో కూడా ప్రచార కార్యక్రమం జరుగుతుందన్నారు. ప్రతి ఇంటికి సందేశాన్ని చేరవేయడంతో పాటు బహిరంగ సభకు తరలి రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి ఎస్‌కె జానిమియా, జిల్లా కార్యవర్గ సభ్యులు పగడాల మల్లేష్, ఏనుగు గాంధీ, మేకల శ్రీనివాసరావు, యానాలి సాంబశివారెడ్డి, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఇటికాల రామకృష్ణ, జిల్లా సమితి సభ్యులు వరదా నర్సింహారావు, జాకీర్, నాయకులు ఆముదాల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

**చారిత్రిక సభలో భాగస్వామ్యులుకండి : బాగం**

జనవరి 18న జరగనున్న చారిత్రిక సభలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఖమ్మం జిల్లా కమ్యూనిస్టు ఉద్యమ చరిత్రలో ఈ సభ చిరస్థాయిగా నిలిచిపోతుందని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. సిపిఐ నగర కౌన్సిల్ సమావేశం ఆదివారం స్థానిక బోనకల్ రోడ్డులో వరదా నర్సింహారావు అధ్యక్షతన జరిగింది. సభలో బాగం మాట్లాడుతూ లక్షలాది మంది ఈ సభకు తరలి రానున్నారని ఖమ్మం నగరం నుంచి 10వేల మంది జన సమీకరణే లక్ష్యంగా పనిచేయాలన్నారు. జనవరి మూడు నుంచి తొమ్మిది వరకు నగరంలోని అన్ని ప్రధాన కూడళ్లతో పాటు నగర వ్యాప్తంగా సభలు, సమావేశాలు నిర్వహించి చారిత్రిక సభను విజయవంతం చేయాలని కోరుతూ ప్రచారాన్ని నిర్వహించాలన్నారు. నగరంలో తొమ్మిదిన భారీ మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించాలని హేమంతరావు సూచించారు. నగరంలోకి ప్రవేశించే నాలుగు ప్రధాన రహదారులను అలంకరించాలని అలంకరణకు ముందు సభ జయప్రదం కోరుతూ ఫ్లెక్సీలను ఏర్పాటు చేయాలన్నారు. బృందాలుగా ఏర్పడి ప్రచారం నిర్వహించాలని ఆయన సూచించారు. ఈ సభలో సిపిఐ నగర కార్యదర్శి ఎస్‌కె జానిమియా, రాష్ట్ర సమితి సభ్యులు మహ్మద్ సలాం, జిల్లా కార్యవర్గ సభ్యులు పగడాల మల్లేష్, మేకల శ్రీనివాసరావు, గాదె లక్ష్మి నారాయణ, యానాలి సాంబశివారెడ్డి, నాయకులు నూనె శశిధర్, జాకీర్, యాకూబ్, సైదా తదితరులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యం



**ప్రజాపక్షం/పాల్వంచ :** పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజల సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని డిసిఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచలోని రెవిన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ 141వ, ఆవిర్భావ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా స్థానిక మార్కెట్‌లోని మహాత్మాగాంధీ విగ్రహం వద్ద కొత్వాల కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేశారు. గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కొత్వాల మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం తీసుకొచ్చిన పార్టీ కాంగ్రెస్ అన్నారు. దేశాభివృద్ధికి పునాదులు వేసింది కాంగ్రెస్ అని తెలిపారు. దేశానికి రాహుల్‌గాంధీని ప్రధానమంత్రని చేసేందుకు ప్రతీ కాంగ్రెస్ కార్యకర్త అలుపెరుగి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ జాలె జానకీరెడ్డి, మాజీ జెడ్పిటిసి సభ్యులు ఎర్రంశెట్టి ముత్తయ్య, జిల్లా ఐఎన్‌టియుసి అధ్యక్షులు ఎస్‌ఏ. జలీల్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొండం వెంకన్నగౌడ్, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, నాయకులు మహిపతి రామలింగం, సాదం రామక్రిష్ణ, బద్ది కిషోర్, ఎస్‌వికె ఆచార్యులు, వై. వెంకటేశ్వర్లు, చింతా నాగరాజు, కాపర్తి వెంకటాచారి పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన సిల్వర్ జూబ్లీ వేడుకలు



**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ :** ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని కరునగిరిపుణ్యక్షేత్రంలో సిల్వర్ జూబ్లీ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. 2024 డిసెంబర్ నెలలో జెండాను చిహ్నంగా ఎగురవేయగా.. దానిని బిషప్ సగిలి ప్రకాష్ అవతనం చేసి ముగింపు చేశారు. ఈ సందర్భంగా అక్కడ యేసు ప్రభు శిలువైయబడిన ప్రతిమను పట్టుకొని దైవజనులు, విశ్వాసులు, కమిటీ సభ్యులు ర్యాలీగా తిరిగారు. అనంతరం ముగింపు వేడుక సభలో వాక్యోపదేశం చేశారు. ఈ కార్యక్రమంలో వికార జనరల్ ఫాథర్ తప్పెట శౌరి, కోశాధికారి ఫాథర్ ఐసక్, సెక్రటరీ ఫాథర్ విజయ్, పుణ్యక్షేత్రం సహాయక గురువు ఆంథోని, పలువురు గురువులు, నన్స్, సంఘం పెద్దలు, దళం సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం




**ప్రజాపక్షం/అశ్వాపురం:** కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదివారం అశ్వాపురం మండల వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయితీలలో ఘనంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఓరుగంటి వీరయ్య భవన్ నందు మండల అధ్యక్షులు ఓరుగంటి బిక్షమయ్య జెండా ఎగురవేసి భారతదేశ అభివృద్ధిలో కాంగ్రెస్ పార్టీ పాత్రను తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎందరో మహా నాయకులను తయారు చేసిందని తెలిపారు. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్, సర్దార్ వల్లభాయ్ పటేల్, లాల్ బహుదూర్ శాస్త్రి తదితర గొప్ప నాయకులను తయారు చేసిన పార్టీ అని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలో జవహర్లాల్ నెహ్రూ, శ్రీమతి ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ, పీవీ నరసింహారావు, మన్మోహన్‌సింగ్ లాంటి ప్రధానుల సారథ్యంలో దేశ అభివృద్ధి గణనీయంగా దూసుకుపోయిందన్నారు. అనంతరం గొల్లగూడెం, సీతారామపురం, మల్లెలమడుగు గ్రామ పంచాయితీ కేంద్రాలలో జరిగిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. సీనియర్ నాయకుడు గాదె కేశవరెడ్డి, లంకమల్ల కొండలరావు, సర్పంచులు సబ్కా పిచ్చయ్య, కుంజా జాను, ఉపసర్పంచ్‌లు శీలం సంజీవరెడ్డి, హర్షా నాయక్, మట్టా వీరభద్రారెడ్డి, కందుల లక్ష్మణ్, కందుల వెంకన్న, భూతం వెంకన్న, గొల్లపల్లి నరేష్, రావులపల్లి నరసింహారావు, వేముల విజయ్, బట్టి వెంకన్న, ఎస్‌కే మోసీన్, కోలా శశికాంత్ తదితరులు పాల్గొన్నారు.

## టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా జోగ రాంబాబు ఎన్నికపై హర్షం



**ప్రజాపక్షం/ఆళ్లపల్లి:** టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా జోగ రాంబాబు ఎన్నిక కావడం పట్ల ఆళ్లపల్లి టిపిటిఎఫ్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బానోతు భోజ్య, ఈసం ముత్తయ్యతో పాటు మండల కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాల పాల్వంచలో నిర్వహించిన టిపిటిఎఫ్ జిల్లా కార్యవర్గ సమావేశంలో జోగ రాంబాబును టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతున్న జోగ రాంబాబుకు ఈ బాధ్యతలు మరింత శక్తిని స్థాయిని, జిల్లా వ్యాప్తంగా ఉపాధ్యాయలోకానికి ఆయన నాయకత్వం దిశా నిర్దేశకంగా ఉంటుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా జోగ రాంబాబుకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, టిపిటిఎఫ్ బలోపేతానికి అందరం కలిసి పని చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో కె లక్ష్మీ నారాయణ, జి కుమార్ రాజా, ఎన్ రామకృష్ణ, నాగమణి, కె రామయ్య, నెహ్రూ, భద్రు, రవి, బిక్షమయ్య, భద్రమ్మ, కొమరం లాలయ్య, బి శ్రీను, బి చిన్న, నీలావతి, కొమరం వసంతరావు, పాయం ప్రసాదరావు, ఈశ్వరి, వసంత, బావ్‌సింగ్, వీరన్న, తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## ఎంఎల్ఏ పాయం చొరవతో రోడ్డు విస్తరణ పనులు



**ప్రజాపక్షం/అశ్వాపురం:** అశ్వాపురం ప్రధాన రహదారి పనుల విషయంలో కొన్ని సాంకేతిక కారణాల వలన ఆలస్యం జరిగిన విషయం తెలిసిందే. దీని వల్ల గ్రామంలోని ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయం పలువురు ఎంఎల్ఏ పాయం వెంకటేశ్వర్లు దృష్టికి తీసుకువెళ్లగా ఆయన వెంటనే స్పందించి ఆర్అండ్‌బి అధికారులతో మాట్లాడి వెంటనే పనులు చేపట్టాలని ఆదేశించారు. దీంతో ఆదివారం రోడ్డు విస్తరణ పరులు ప్రారంభం అయ్యాయి. 3 లేదా 4 రోజుల్లో బీటీ లేయింగ్ పూర్తి అవుతుందని అధికారులు తెలిపారు. సత్వరమే స్పందించి పనులు చేపట్టినందుకు ఎంఎల్ఏ పాయం వెంకటేశ్వర్లుకు, ఆర్అండ్‌బి అధికారులకు మండల కాంగ్రెస్ పార్టీ తరపున కృతజ్ఞతలు తెలిపారు.

## ఎంఎల్ఏ పాయంకు ధన్యవాదాలు



**ప్రజాపక్షం/అశ్వాపురం:** పినపాక నియోజకవర్గ ఎంఎల్ఏ పాయం వెంకటేశ్వర్లుకి అశ్వాపురంలో ప్రధాన రహదారి వెంబడి డివైడర్ల వలన ఇరువైపుల రోడ్డు బాగా లేకపోవడం వాహనాల రాకపోకల సమయంలో దుమ్ము, ధూలి వలన ప్రజలకు ప్రధాన రహదారి పక్కన ఉన్న షాపులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమస్య దృష్ట్యా శనివారం వారికి వినతి పత్రం అందించి సమస్యను విన్నవించగా, ఎంఎల్ఏ పాయం వెంకటేశ్వర్లు వెంటనే స్పందించి తక్షణం ఆర్అండ్‌బి అధికారులకు ఆదేశాలు జారీ చేయగా అధికారులు వెంటనే స్పందించి ఆదివారం రోడ్డు విస్తరణ పనులు ప్రారంభించి నందుకు ఎంఎల్ఏ పాయంకు అశ్వాపురం గ్రామ ప్రజలు, వ్యాపారస్తుల తరపున సర్పంచ్, ఉపసర్పంచ్ సదర్‌లాల్, తుళ్లూరి ప్రకాష్‌లు కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు.

## యడవల్లి రాంరెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన భట్టి



**ప్రజాపక్షం/కూసుమంచి:** కూసుమంచి మండలం పాలేరు గ్రామంలో ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యడవల్లి రాంరెడ్డి చిత్రపటానికి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదివారం నాడు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. రాంరెడ్డి మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు. వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ, జిల్లా నాయకులు బజ్జూరు వెంకటరెడ్డి, కూసుమంచి మండల నాయకులు, పాలేరు గ్రామ నాయకులు కొత్త విజయపాల్‌రెడ్డి, ఎడవల్లి పుల్లారెడ్డి, కొత్త పుల్లారెడ్డి, బత్తుల ఉప్పయ్య, దోమల ఎంకన్న, ఎడవల్లి ఉపేందర్‌రెడ్డి, తైదల వీరస్వామి, పుల్కారి వీరబాబు, కాంగ్రెస్ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# దేశానికి స్వాతంత్ర్యం తెచ్చేందుకు పుట్టిందే కాంగ్రెస్

**- మధిరలో కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించిన డిప్యూటీ సిఎం భట్టి**





**ప్రజాపక్షం/ మధిర ః** భారతదేశానికి స్వాతంత్ర్య తీసుకురావడానికి పుట్టిన పార్టే కాంగ్రెస్ పార్టీ అని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్‌శాఖమాత్యులు మల్లు భట్టివిక్రమార్క అన్నారు. ఆదివారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంనందు కాంగ్రెస్ ఆవిర్భావదినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సమావేశంలో డిప్యూటీ సిఎం భట్టి మాట్లాడుతూ 1885లో ముంబైలో 86మంది సభ్యులతో మొదలైన కాంగ్రెస్ ప్రస్థానం అద్వితీయమని, కాంగ్రెస్ జాతీయ పార్టీగా రూపాంతరం చెంది భారతదేశ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ విశేష సేవలు అందించిందని కొనియాడారు. దేశస్వాతంత్ర్యం రాజ్యాంగ, ప్రజాస్వామ్య పరిరక్షణే కాంగ్రెస్ లక్ష్యమన్నారు. అణగారిన వర్గాల గొంతుకగా నిల్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని కొనియాడారు. స్వాతంత్ర్య పోరాటంలో పోరాడిన అనేక యోధులకు మధిర ప్రాంతం ఆశ్రయం కల్పించిందని అన్నారు. ఆనాడు వందేమాతరం గీతాన్ని బహిష్కరిస్తే సవాల్ విసిరి నిజాం పోలీసులకు ధీటుగా నిలబడి మధిర ప్రాంతంలో మూడు రంగుల జాతీయ జెండాను మహాయోధులు సర్దార్ జమలాపురం కేశవరావు ఎగురవేశారని డిప్యూటీసిఎం గుర్తు చేశారు. ఆనాడు వందేమాతరం గేయం పాడటంపై నిజాం ప్రభుత్వం నిషేదం విధించినప్పుడు ఆ గడ్డపై స్వతంత్ర కాంక్షను రగిలించిన ఘనత ఆయనదిన్నారు. గ్రంథాలయ ఉద్యమం, ఆంధ్ర మహాసభల ఉద్యమానికి మధిర పట్టణం కేంద్రంగా నిలిచిందని గుర్తు చేశారు. హైద్రాబాద్ రాష్ట్రానికి జవహర్‌లాల్ నెహ్రూ ప్రధాని మంత్రిగా అప్పటి హోంమంత్రి సర్దార్ వల్లభాయిపట్టేల్ ఆధ్వర్యంలో జరిగిన పోలీస్ యాక్షన్ ఫలితంగా సెప్టెంబర్ 17, 1984న స్వేచ్ఛా వాయువులు లభించాయని అన్నారు. అభివృద్ధిలో మధిర పట్టణం ఉరకలు పెట్టిస్తానని, మధిర ప్రాంతంలో ఔటర్ రింగ్ రోడ్డు, అండర్ గ్రౌండ్ డ్రైనేజి, సోలార్ విద్యుత్ ప్లాంట్లు, విద్య, టూరిజం హబ్, పరిశ్రమలు ఏర్పాటు లాంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలతో పాటు మధిర పట్టణ ప్రజలకు అన్ని మౌలిక వసతులు కల్పించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, మిరియాల రమణగుప్తా, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చావా వేణు, మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నర్సింహారావు, జిల్లా నాయకులు కొండబాల కోటేశ్వరరావు, మల్లాది వాసు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అనుబంధ సంఘాల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

# శతాబ్ది ఉత్సవాల ముగింపు సభను జయప్రదం చేయండి

**సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్‌రెడ్డి**



**ప్రజాపక్షం/చింతకాని :** జనవరి 18న ఖమ్మంలో జరిగే సిపిఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు సభ కు  చింతకాని మండల వ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలు హాజరై విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. మండల పరిధిలోని రామకృష్ణాపురం గ్రామంలో సిపిఐ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జెండా ఆవిష్కరించారు. నాగిలిగొండ గ్రామంలో  శాఖ సమావేశం  నిర్వహించారు. ఈ సందర్భంగా రెండు గ్రామాల్లో జరిగిన సభల్లో  జమ్ముల మాట్లాడుతూ భారతదేశ గడ్డపై సిపిఐకి వందేండ్లన్నారు. దీనికి గుర్తుగా శతాబ్ది ఉత్సవాల ముగింపు సభను నిర్వహిస్తున్నామని తెలిపారు.వందేండ్ల మహా ప్రస్థానంలో నిత్యం ప్రజాసమస్యల పరిష్కారం కోసం అనేక పోరాటాలు నిర్వహించిన చరిత్ర సిపిఐ సొంతమన్నారు. ఏ పార్టీకి లేని ఘన చరిత్ర సిపిఐ కి ఉందన్నారు. భూస్వాముల చెరనుండి లక్షలాది ఎకరాల భూములను స్వాధీనం చేసుకుని పేదలకు పంచిపెట్టిన ఘన చరితను లిఖించుకున్న  సిపిఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు సభకు చింతకాని మండలం నుంచి అన్ని వర్గాల ప్రజలు అదిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. నాగిలిగొండ గ్రామం నుండి పురుషులు రెడ్ షర్ట్స్, మహిళలు చీరలతో, డప్పు కోలాట నృత్యాలతో భారీగా ఖమ్మం తరలి రావాలన్నారు. ఈకార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు  ఏపూరి రవీంద్రబాబు, నాగిలిగొండ సర్పంచ్ ఏపూరి పద్మ, జిల్లా నాయకులు పగిళ్లపల్లి ఏసు, రైతుసంఘం మండల కార్యదర్శి పదిమల వెంకట నర్సయ్య, శాఖ కార్యదర్శి చాట్ల రమేష్, సహాయ కార్యదర్శి దమ్మాలపాటి రవి, షేక్ చిన్న జాన్  వార్డు సభ్యులు రామారావు, గుంటి రజిత ఆనందరావు,చెన్నా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్ర

**-కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన**



**ప్రజాపక్షం/ రఘునాథపాలెం :** ఉపాధి హామీ పథకం చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు బిజెపి ప్రభుత్వం కుట్ర చేస్తుందని అందులో భాగంగానే మహాత్మ గాంధీ పేరును తొలగించిందని మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ మానుకొండ రాధాకిషోర్ తెలిపారు. అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఆదివారం మండల కేంద్రంలోని యాపిల్ సెంటర్ వద్ద ఉపాధి హామీ పథకానికి సంబంధించి మహాత్మ గాంధీ పేరు తొలగించడాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ నాయకులు నిరసన తెలిపారు. మండల కన్వీనర్ వాంకుడోత్ దీపక్ నాయక్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మానుకొండ రాధాకిషోర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాధాకిషోర్ మాట్లాడుతూ మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేసేందుకు కుట్ర పన్నుతుందన్నారు. అందులో భాగంగా ప్రతి ఏడాది బడ్జెట్‌లో నిధులను తగ్గిస్తూ వస్తుందని ఇప్పుడు గాంధీ పేరును తొలగించిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చెరుకూరి పూర్ణచందర్ రావు, కోటేరు నర్సిరెడ్డి, మాధంశెట్టి హన్మంతరావు, బండి వెంకన్న, కొంటెముక్కుల నాగేశ్వరరావు, బాతుల సుధాకర్, లాల్‌సింగ్, బాలాజీ నాయక్, చిన్నా నాయక్, కోటేష్ నాయక్, బండి నాగేశ్వరరావు, సుధీర్, రామ్మూర్తి నాయక్, పలువురు నాయకులు  పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**ప్రజాపక్షం/కూసుమంచి:** కూసుమంచి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1996,97 సంవత్సరంలో పదవ తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం నాడు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆనాటి గురువులు తెలుగు మాస్టారు సురేందర్‌రెడ్డి, బయాలజీ ఉపాధ్యాయురాలు ఆశ, సోషల్ మాస్టారు జనార్ధన్, ఎల్‌డిసి రమణ, లెక్కల మాస్టారు జనార్ధన్, దేవానందం, మొగులయ్యను ఘనంగా సన్మానించి, సత్కరించారు. పూర్వ విద్యార్థులందరూ వివిధ హోదాలో ఉద్యోగాలు చేసుకుంటూ రాజకీయాల్లో కొనసాగుతూ, వ్యాపారంలో స్థిరపడి ఇన్ని సంవత్సరాల తర్వాత కలుసుకొని సంతోషం వ్యక్తం చేసుకోవడం జరిగింది. ఈసందర్భంగా గురువులు మాట్లాడుతూ మీరు ఇంత ఉన్నంత స్థానంలో ఉండటం గొప్ప విషయమని, భవిష్యత్తులో కూడా ఇంకా మునుముందు కొనసాగాలని కోరారు.

# నేటి నుంచి యాప్ ద్వారా యూరియా అమ్మకాలు

**-జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య**



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** జిల్లాలో సోమవారం నుంచి యూరియా అమ్మకాలు ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్ ద్వారా మాత్రమే అమ్మకాలు జరుగుతాయని జిల్లా వ్యవసాయ అధికారి డి. పుల్లయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గత వానాకాలంలో జరిగిన సంఘటనలను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా యూరియా సరఫరా చేయాలనే ఉద్దేశంతో ఈ యాప్‌ను ప్రవేశపెట్టిందన్నారు. అవసరమైన రైతులకు యూరియాను అందుబాటులో ఉంచడం, క్యూలో రైతులు నిలబడి ఆందోళన చెందడాన్ని నిరోధించడం, ఎవరి వద్ద ఎంత యూరియా అందుబాటులో ఉందో తెలుసుకోవడం ఈ యాప్ యొక్క ముఖ్య ఉద్దేశమన్నారు. రైతులు ఈ యాప్ ద్వారా జిల్లాలో అందుబాటులో ఉన్న యూరియాను వారి పంట సాగు చేస్తున్న రకం, విస్తీర్ణాన్ని బట్టి జిల్లాలో ఏ డీలర్, సొసైటీ నుంచైనా అందుబాటులో ఉన్న యూరియాను బుక్ చేసుకోవచ్చునని తెలిపారు. ఒకసారి బుక్ చేసుకున్న తర్వాత 24 గంటల్లోపు ఆ రైతు బుక్ చేసుకున్న డీలర్, సొసైటీ వద్దకు వెళ్లి కొనుగోలు చేయవచ్చునని తెలిపారు. 24 గంటల లోపు యూరియా తీసుకోని పక్షంలో ఆ బుకింగ్ రద్దవుతుందని మళ్లీ రైతు బుకింగ్ చేసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. పట్టాదారులు, పాస్‌పుస్తకాలు లేని వారు, కౌలు రైతులు యూరియాను బుక్ చేసుకునే వెసులుబాటు ఉందని తెలిపారు. కౌలుదారులు ఎవరి వద్ద కౌలుకు తీసుకున్నారో వారి పట్టాదారు పాసుపుస్తకం నెంబర్ ద్వారా యూరియా బుక్ చేసుకోవచ్చునని అయితే సదరు పట్టాదారుడు ఓటిపి చెప్పాల్సి ఉంటుందన్నారు. ఈ యాప్‌కు సంబంధించి రైతులకు అవగాహన కల్పించడానికి ప్రతి విక్రయ కేంద్రం వద్ద వ్యవసాయ శాఖ ద్వారా నియమించబడిన ఒక వ్యక్తి లేదా ఏఈవో సహాయం చేస్తారని తెలిపారు. రైతులందరూ ఈ యాప్‌ను వినియోగించుకుని యూరియా కొనుగోలు చేయాలని కోరారు. అదేవిధంగా డీలర్లు, సహకార సంఘాల వారు ఈ యాప్‌లో మాత్రమే యూరియా అమ్మకాలు చేపట్టాలని ఆదేశించారు.

# నేడు ఎల్‌ఐజి ఫ్లాట్లపై అవగాహన

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** హౌజింగ్ బోర్డు ఆధ్వర్యంలోని ఎల్‌ఐజి ఫ్లాట్ల విక్రయాలు, కేటాయింపు ప్రక్రియపై సోమవారం శ్రీరాం నగర్‌లోని హౌజింగ్ బోర్డు ప్రాజెక్టు సైట్ వద్ద అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు హౌజింగ్ బోర్డు చీఫ్ ఇంజనీర్ వి. రమణారెడ్డి, బోర్డు కార్యదర్శి ఎస్. విమల ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అధికారుల బృందం ఈనెల 29న సోమవారం ఉదయం 11.30 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు అందుబాటులో ఉంటారని తెలిపారు. శ్రీరాం నగర్‌లో హౌజింగ్ బోర్డు, ప్రైవేటు భాగస్వామ్యంతో నిర్మించిన అపార్ట్‌మెంట్లలోని ఫ్లాట్లను అఫర్టబుల్ హౌజింగ్ క్రింద అల్పాదాయ వర్గాల ప్రజలకు విక్రయించాలని నిర్ణయించి నోటీఫికేషన్ విడుదల చేసినట్లు వారు తెలిపారు. మార్కెట్ కంటే తక్కువ ధరలో రూ.11.25 లక్షలకే అందుబాటులోకి వస్తున్న ఈ ఫ్లాట్లకు సంబంధించి దరఖాస్తు చేసుకునే విధానం, కేటాయింపు పద్ధతులు తదితర అంశాలపై అవగాహన కల్పించడంతో పాటు సందేహాలను నివృత్తి చేసేందుకు అధికారులు అందుబాటులో ఉంటారని తెలిపారు. ఫ్లాట్ల కొనుగోలుకు ఆసక్తి ఉన్న వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని బోర్డు కార్యదర్శి తెలిపారు.

# యాప్ ద్వారా యూరియా బుకింగ్

**ప్రజాపక్షం/ రఘునాథపాలెం :** ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్ ద్వారా రైతులు యూరియాను బుక్ చేసుకుని కొనుగోలు చేయాలని మండల వ్యవసాయ అధికారి కె. ఉమామహేశ్వరరెడ్డి తెలిపారు. రైతులు పట్టాదారు పాసుపుస్తకం వివరాలతో యాప్‌లో రిజిస్టర్ చేసుకోవాలని ఆ రైతుకు అర్హత ఉన్నటువంటి యూరియా బస్తాల సంఖ్యను చూపిస్తుందన్నారు. ఎకరం ఉన్న రైతులు వారి యొక్క యూరియా మొత్తాన్ని ఒకే దఫా కొనుగోలు చేయవచ్చునని తెలిపారు. రెండు నుంచి ఐదు ఎకరాలు ఉన్న వారు రెండు దఫాలు 15 రోజుల వ్యవధిలో కొనుగోలు చేయవచ్చునని, ఐదు నుండి 20 ఎకరాలు ఉన్న వారు మూడు దఫాలుగా కొనుగోలు చేసుకోవచ్చునని 20 ఎకరాలు పైబడిన వారు వారికి కేటాయించిన యూరియాను నాలుగు దఫాలుగా కొనుగోలు చేయవచ్చునని తెలిపారు. ప్రతి విడత కొనుగోలుకు 15 రోజులు విరామం ఉంటుందని తెలిపారు. రైతు బుక్ చేసుకుంటే 24 గంటల వరకు బుకింగ్ అందుబాటులో ఉంటుందని తెలిపారు.

# నేటి నుండి అమలులోకి రానున్న ఫర్టిలైజర్ బుకింగ్ యాప్



**ప్రజాపక్షం/ బోనకల్ ః** ప్రస్తుత యాసంగి సీజన్లో యూరియా కొనుగోలు చేసేందుకు వ్యవసాయశాఖ ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ అమలులోకి రానున్నదని మండల వ్యవసాయ అధికారి పసునూరి వినయ్‌కుమార్ తెలిపారు. గత వానకాలంలో యూరియా కోసం రైతులు ఇబ్బందులు పడిన విషయాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ యాప్‌ను అమలులోకి తీసుకురావడం జరిగిందని తెలిపారు. రైతులు ఈ యాప్ ద్వారా జిల్లాలో అందుబాటులో ఉన్న యూరియాను వారి పంట, విస్తీర్ణాన్ని బట్టి జిల్లాలో ఏ డీలర్ అయినా ఏ సొసైటీలో అయినా అందుబాటులో ఉన్న యూరియాను బుక్ చేసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఒకసారి బుక్ చేసుకున్న తర్వాత 24గంటలలోపు ఆ రైతు బుక్ చేసుకున్న డీలర్ దగ్గరికి వెళ్లి కొనుగోలు చేయవచ్చునని, ఏదైనా పరిస్థితుల్లో 24గంటలలోపు యూరియా తీసుకోనట్లయితే బుకింగ్ రద్దు అవుతుందని తెలిపారు.  రైతులందరరూ ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్‌పై అవగాహన కలిగి ఉండాలని, రైతులందరూ కూడా ఈ యాప్‌ను వినియోగించుకుని యూరియాను కొనుగోలు చేయాలని సూచించారు.

# సిపిఐ శతాబ్ధి ఉత్సవాల బహిరంగ సభను జయప్రదం చేయండి

## సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్‌రెడ్డి




**ప్రజాపక్షం/ బోనకల్ :** భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) 100 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ఖమ్మంలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభకు పార్టీ శ్రేణులు దండుగా కదలివచ్చి జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. కలకోటలో యంగల వెంకటమ్మ అధ్యక్షతన జరిగిన సిపిఐ బోనకల్ మండల సమితి సమావేశానికి ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడుతూ త్యాగాలతో పునీతమైన చరిత్ర కలిగిన పార్టీ సిపిఐ అన్నారు. ఖమ్మం జిల్లాలో తొలి తరం కమ్యూనిస్టు నాయకులు బోనకల్ మండలంలో ప్రారంభమైందన్నారు. ఈ మండలానికి చెందిన రావెళ్ల జానకిరామయ్య, పారుపల్లి రామయ్యలు వరంగల్‌లో జరిగిన తొలి పార్టీ క్లాసులకు హాజరై ఎర్రజెండాను ఈ ప్రాంతానికి తీసుకువచ్చారన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో ఈ ప్రాంతం కీలక పాత్ర పోషిందన్నారు. ఎందరో అమరవీరుల ప్రాణత్యాగాలతో ఈ పార్టీని నిలబెట్టారన్న చరిత్రను ప్రస్తుత యువతకు తెలియచెప్పాలన్నారు. పార్టీ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభకు దేశం నలుమూలల నుండి కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు అభిమానులు రానున్నారని, వారికి అతిథ్యం పలికే మన జిల్లా నుండి అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొనేలా కార్యకర్తలు చూడాల్సిన బాధ్యత ఉందన్నారు. ప్రతి కార్యకర్త వారింట్లో జరిగే పండుగలా భావించి బంధు మిత్రులను బహిరంగ సభకు ఆహ్వానించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తోట రామాంజేయులు, బెజవాడ రవిబాబు, బోనకల్ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, సహాయ కార్యదర్శి బురి నాగేశ్వరరావు, కార్యవర్గ సభ్యులు మాతంగి శ్రీనివాసరావు, ఏలూరి పూర్ణచంద్రరావు, గ్రామాల కార్యదర్శులు బెజవాడ నరేష్, వెంగళ రమేష్, వంగాల కృష్ణ, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మద్యం సిండికేట్ దందా..!

**-రెస్టారెంట్లను తలపిస్తున్న వైన్స్‌షాపులు**
**-యథేచ్ఛగా మద్యం విక్రయాలు**
**-మత్తులో జోగుతున్న ఎక్సైజ్ శాఖ**






**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** నిఘా నిద్రోతుంటే..దగా దండుకుంటుంది....పర్యవేక్షించాల్సిన అధికారులు... మౌనం వెనక ఎన్నో అర్థాలు...రెస్టారెంట్ల ను తలపిస్తున్న వైన్స్‌షాపులు...దర్జాగా మద్యం షాపులలో సిటింగ్ ఏర్పాటు...హోల్‌సేల్ కోసం ఏకంగా రెండు షాపులు కేటాయింపు... అదనపు ధరలతో విక్రయాలు...ఏమోనండి మాకు కనిపించవండి....అన్నట్లు గా సంబంధిత శాఖ అధికారులు మత్తులో జోగుతున్నారా అనే విమర్శలు వినవస్తున్నాయి....ఇది నేలకొండపల్లి ఎక్సైజ్ సర్కిల్ లో దందా.....

ఖమ్మం జిల్లా లోని నేలకొండపల్లి ఎక్సైజ్ సర్కిల్ లో మద్యం సిండికేట్ వ్యాపారం జోరుగా సాగుతుంది...ఒక్క నేలకొండపల్లి మండలంలోనే మొత్తం ఐదు దుకాణాలు ఉన్నాయి. కానీ ఒక్కటి కూడ నిబంధనలు పాటించటం లేదు..వైన్స్ షాపులలో మద్యం విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. కనీసం పర్మిట్ రూమ్ లకు అనుమతి కూడ తీసుకోకుండా...దర్జాగా మద్యం దుకాణాలలో సిటింగ్ ను ఏర్పాటు చేస్తున్నారు. ఎవరైనా ఎక్సైజ్ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవటం లేదు...కనీసం అటు వైపు కూడ తొంగి చూడటం లేదనే విమర్శలు వినవస్తున్నాయి. ఇక పల్లెలలో పుట్టగోడుగులా పుట్టకొస్తున్నా....బెల్ట్‌షాపుల కు మద్యం సరఫరా చేసేందుకు నిబంధనలకు విరుద్ధంగా ఏకంగా రెండు మద్యం దుకాణాలనే హోల్‌సేల్ విక్రయాల కోసం కేటాయించరంటే ఎక్సైజ్ శాఖ ఏ మాత్రం పని చేస్తుందో అర్థం చేసుకోవచ్చు. అంతేనా బెల్ట్‌షాపు లకు ఒక్కో క్వార్టర్ కు రూ.20 అదనంగా విక్రయిస్తున్నారు. మరి బెల్ట్‌షాపు విక్రయదారులు ఏ మేరకు విక్రయస్తున్నారో మందు బాబులకే తెలియాలి. చెరువుమాధారం, రాజేశ్వరపురం లోని మద్యం దుకాణాలను అక్కడ నుంచి ఎత్తివేసి నేలకొండపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేయటంతో అక్కడ మందు ప్రియులు బెల్ట్‌షాపు ల వద్ధ అదనంగా ధరలు చెల్లించి తీసుకోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మా గ్రామాలకు మంజూరైన మద్యం దుకాణాలను మా గ్రామాలలోనే ఏర్పాటు చేయాలని ఆయా గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. వీటి పై ఆందోళనలు చేయాలని గ్రామస్తులు తీర్మానించారు.

### సిండికేటుగా మారి...

మద్యం విక్రయాల నుంచి భారీగా దండుకునేందుకు మద్యం వ్యాపారులు సిండికేట్‌గా మారారు. దీంతో వారు చెప్పిందే ధరలు...వారు నిర్ణయాలు సర్వాధికారాలు...ప్రభుత్వం లెక్కలో లేని బెల్ట్‌షాపుల నుంచి ప్రతీ రోజు అదనం ధరలతో లక్షల రూపాయలు వసూలు చేస్తున్నారు. ఇవన్నీ ఎక్సైజ్ శాఖ కు తెలియదంటా....కనీసం మొక్కుబడిగా కూడ తనీఖీలు చేయటం లేదంటే శాఖ అధికారుల తీరు ఉంది...నవ్విపోదురు గాక నాకేటి సిగ్గు అన్నట్లు గా శాఖ తీరు ఉందని పలువురు చర్చించుకుంటున్నారు. రెండు దుకాణాలు పక్కపక్కనే బహిరంగంగానే హోల్‌సేల్ కోసం ఏర్పాటు చేసిన మౌనం ఎందుకు వహిస్తున్నారో అర్థం కానీ పరిస్థితి నెలకొంది. ఇవన్నీ దర్జాగా సాగుతున్న శాఖ అధికారులకు కనపడటం లేదా....మద్యం మత్తు లో జోగుతున్నారా అనే విషయం సర్కిల్ లో చర్చంశనీయంగా మారింది. ఈ విషయ పై సంబంధిత అధికారులను వివరణ కోరేందుకు ప్రయత్నింగా అందుబాటులో లేరు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు నేలకొండపల్లి ఎక్సైజ్ సర్కిల్ లో జోరుగా సాగుతున్న బెల్ట్‌షాపుల నిర్వహణ...హోల్‌సేల్ విక్రయాలు...సిటింగ్ వ్యవహారాల పై చర్యలు తీసుకుంటారా లేదా వేచి చూడాల్సిందే మరి.

# కాంగ్రెస్, ఆర్యవైశ్య కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఉపాధిహామీపై నిరసన



**ప్రజాపక్షం/వైరా:** ఉపాధిహామీ పధకానికి మహాత్మాగాంధి పేరు తొలగించడం మహా దారుణమని కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కుట్రలు కుతంత్రాలు చేస్తూ ప్రముఖుల పేర్లు తొలగిస్తూ ఆర్యవైశ్యులను అవమానిస్తుందని నిరుపేదలను తీవ్ర ఇబ్బందులకు గురిచేసే విధంగా కార్యక్రమాలు చేస్తుందని, ధనికులను ఇంకా ధనికులు చేస్తుందని వైరా శాసనసభ్యులు మాలోతు రాందాస్‌నాయక్ అన్నారు. స్థానిక గాంధిచౌక్ నందు గాంధి విగ్రహం వద్ద కాంగ్రేస్ పార్టీ, ఆర్యవైశ్య కార్పొరేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఉపాధిహామీ పధకంలో మహాత్మాగాంధి పేరు తొలగింపు నిరసనగా చేపట్టిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు పసుమర్తి సీతాచంద్రరావు మాట్లాడుతూ అహింసా మార్గంలో దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన గొప్ప మహానుభావుడని కులమత రహితంగా మహాత్మాగాంధి పూజనీయుడని దేవుడితో సమానమని పేరు తొలగించడం దుర్మార్గమని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ మాజీ వైస్‌చైర్మన్ బొర్రా రాజశేఖర్, ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య కార్పొరేషన్ ఇంచార్జి గ్రంధి ప్రవీణ్‌కుమార్, మిట్టపల్లి రాఘవరావు, శీలం నర్సిరెడ్డి, బోళ్ళ గంగారావు, డాక్టర్ కాపా మురళీకృష్ణ, మిట్టపల్లి శ్రీనివాసరావు, ఏదునూరు సీతారాములు, రంగా జనార్ధన్, రాయల నాగేశ్వరరావు, గుండెల రవికుమార్, కొదుమూరు కోటేశ్వరరావు, తాడికొండ రాము, ముళ్ళపాటి సీతారాములు, వజినేపల్లి చక్రవర్తి, దార్న రాజశేఖర్, బోళ్ళ గంగారం, ఏదునూరి సీతారాములు, ఆత్మకూరు శేషగిరిరావు, మిట్టపల్లి సతీష్, బండారు కృష్ణారావు, మైలవరపు శ్రీనివాసరావు, కొణతం రాజారావు, శ్రీనివాసరావు, గజ్జల కృష్ణమూర్తి, కొప్పురావూరు శబరినాధ్, వేముల కిషోర్, తెల్లాకుల సందీప్, చిన్ని నరేష్, మిట్టపల్లి భాస్కర్, మిట్టపల్లి వినోద్, లగడపాటి బోసు, ప్రభాకర్ తదితరులు నిరసన తెలిపారు.

# లారీ ఢీ.. ఇద్దరు మృతి



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** అతి వేగంగా వెళ్లే లారీ ఒకటి వెనుక నుంచి ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో దానిపై ప్రయాణించే ముగ్గురిలో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన ఆదివారం సాయంత్రం సత్తుపల్లిలోని పెద్దవంతెన వద్ద చోటుచేసుకుంది.. వివరాలు ఈ విధంగా ఉన్నాయి.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని చింతలపూడి మండలం, కంద్రికగూడెంకు చెందిన పుచ్చ మధు తన భార్య తేజస్విని, 8వ తరగతి చదివే కొడుకు దేవేందర్ తో కలసి ద్విచక్ర వాహనంపై సత్తుపల్లి నుంచి స్వగ్రామం వెళుతున్నారు. ఈ క్రమంలో సత్తుపల్లి శివార్లలోని పెద్ద వంతెనపై ప్రయాణిస్తుండగా వెనుక నుంచి అతివేగంగా వెళ్లే లారీ ఒకటి బలంగా ఢీకొనడంతో ద్విచక్ర వాహనంపై వెనుక కూర్చున్న భార్య, కొడుకు అక్కడికక్కడే మృతి చెందారు.. మధు కాలికి తీవ్రమైన గాయం కావడంతో ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి కారణమైన లారీ తప్పించుకునే నేపథ్యంలో సత్తుపల్లి మండలం, గంగారం దాటుతుండగా పోలీసుల సమాచారం మేరకు గ్రామస్తులు పట్టుకున్నారు. మృతులను ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ ప్రారంభించారు.

# రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు భీమవరం విద్యార్థిని

**ప్రజాపక్షం/ఎర్రుపాలెం :** మండల పరిధిలోని భీమవరం పాఠశాలకు చెందిన శీలం శ్రావణి జిల్లా స్థాయిలో జరిగిన ఖో ఖో పోటీల్లో ఎర్రుపాలెం మండలం టీమ్ ప్రథమ బహుమతి పొంది రాష్ట్రస్థాయి ఖో ఖో పోటీలకు ఎంపికైందని పాఠశాల హెచ్‌ఎం ఉపేందర్, పిఇటి డి.నరాలసాంబశివారెడ్డి తెలిపారు. ఈ నెల 29 నుంచి 31వ తేదీ వరకు వికారాబాద్ జిల్లా తాండూరులో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో ఖమ్మం జిల్లా జట్టు తరుపున శ్రావణి పాల్గొనున్నట్లు తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన శ్రావణిని పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది గ్రామస్తులు తదితరులు అభినందించారు.

# ఘనంగా కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం



**ప్రజాపక్షం/కల్లూరు:** కల్లూరు లోని ఎంపీడీవో కార్యాలయం వద్ద మార్కెట్ కమిటీ చైర్మన్ భాగం నీరజాదేవి సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పసుమర్తి చందర్రావు కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి సోనియాగాంధీ ఆధ్వర్యంలో దేశంలో చేస్తున్న పలు సంక్షేమ పథకాలు, అభివృద్ధి పథకాలు, శాశ్వత పథకాలు, బీమా పథకాలను, ప్రజల్లోకి తీసుకెళ్లాలని వక్తలు కార్యకర్తలను నాయకులను కోరారు. రాజీవ్ గాంధీ ,ఇందిరా గాంధీ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. అంబేద్కర్ సెంటర్ వద్ద కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆలకుంట నరసింహారావు, అంకిరెడ్డి సత్యనారాయణరెడ్డి, భూక్య శివ పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ నల్లమోతు మోహన్‌రావు అరెస్టు




**ప్రజాపక్షం/ తల్లాడ :** గత గ్రామపంచాయతీల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని హైద్రాబాద్‌లో తలపెట్టిన కార్యక్రమానికి వెళ్తున్న తల్లాడ మండలం గోపాలపేట మాజీ సర్పంచ్ నల్లమోతు మోహన్‌రావును తల్లాడ పోలీసులు ఆదివారం అరెస్టు చేశారు. ఈ సందర్భంగా తల్లాడ రెండవ ఎస్సై వెంకటేష్ ఆధ్వర్యంలో పోలీసులు ఆయనను అదుపులోకి తీసుకుని పోలీస్‌స్టేషన్‌కు తీసుకువచ్చి అరెస్టు చేశారు. అనంతరం మోహన్‌రావు మాట్లాడుతూ సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తమ సమస్యల పరిష్కారానికి వెళ్తున్న తమను అరెస్టు చేయటం సరైంది కాదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ హెడ్ కానిస్టేబల్ చెన్నారావు తదితరులు ఉన్నారు.

# ఘనంగా కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం



**ప్రజాపక్షం/ఇల్లందు:** కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద ఇల్లందు శాసన సభ్యులు కోరం కనకయ్య కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 140 సంవత్సరాలకు పైగా చరిత్ర కలిగిన ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీనేనని, పేదలు, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలు అనన్యసాధరమని పేర్కొన్నారు. దేశంలో కీలక ప్రాజెక్టులు, ప్రభుత్వ రంగ సంస్థలు స్థాపించడం, కంప్యూటర్ యుగాన్ని భారతదేశానికి పరిచయం చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని తెలిపారు. అనంతరం మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరును మార్చే ప్రయత్నాలకు వ్యతిరేకంగా, బిజెపి ప్రభుత్వ విధానాలను ఖండిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈకార్యక్రమంలో పట్టణ మండల కాంగ్రెస్ అధ్యక్షులు దొడ్డ డానియల్, పులి సైదులు, మార్కెట్ యార్డ్ చైర్మన్ బానోత్ రాంబాబు, మాజీ వైస్ ఎంపీపీ మండల రాము, జాఫర్, సుదర్శన్ కోరి, ఎదలపల్లి అనసూయ, సాంబమూర్తి, ఇమామ్, నంద కిషోర్, జివి భద్రం, మహిళా కాంగ్రెస్ , యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ, ఐఎన్‌టియూసి నాయకులు, నూతనంగా ఎన్నికైన సర్పంచులు, వార్డు మెంబర్లు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రాజకీయాలకతీతంగా మధిర పట్టణాభివృద్ధి

**- విద్య, టూరిజం హబ్‌గా మధిర నియోజకవర్గాన్ని తీర్చిదిద్దుతా**
**- మున్సిపల్ నూతన భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన డిప్యూటీ సిఎం భట్టి**





**ప్రజాపక్షం/మధిర :** స్వాతంత్ర పోరాటం నుంచి నేటి వరకు గొప్ప చరిత్ర కలిగిన పట్టణం మధిర అని, రాజకీయాలకతీతంగా మధిర పట్టణాభివృద్ధి చేసి చూపిస్తానని తెలంగాణ ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క అన్నారు. ఆదివారం మధిరలో పర్యటించిన భట్టి ముందుగా స్థానిక మున్సిపల్ కార్యాలయం నందు రూ.3కోట్లతో మున్సిపల్ నూతన భవన నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం కార్యాలయం ఆవరణంలో జరిగిన సభలో వారు మాట్లాడుతూ మధిర సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. మధిర పట్టణం శరవేగంగా అభివృద్ధి జరుగుతోందని, పట్టణాభివృద్ధికి అనుగుణంగా రోడ్ల విస్తరణ పనులతో పాటు డ్రైనేజి నీరు బయటకు రాకుండా అండర్ డ్రైనేజి నిర్మాణ పనులు వేగంగా చేపడుతున్నట్లు తెలిపారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజి నిర్మాణ పనుల్లో నాణ్యత లేకపోతే ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని, సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్లపై కఠిన చర్యలు ఉంటాయని ఆయన తెలిపారు. అండర్ డ్రైనేజి పనుల్లో ఎటువంటి లోపాలు లేకుండా ఉన్నతస్థాయి అధికారుల పర్యవేక్షణలో పనులు పూర్తి చేసేందుకు ఆదేశించామన్నారు. అదేవిధంగా గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తున్నట్లే మధిర పట్టణంలోని పేదలు నివసించడానికి జిప్లస్ టు టవర్స్‌తో హౌసింగ్ కాలనీ నిర్మించనున్నట్లు, త్వరలోనే ఈ కార్యక్రమానికి భూమి పూజ చేస్తామని డిప్యూటీ సిఎం వివరించారు. నూతన కోర్టు భవన పనుల శరవేగంగా సాగుతున్నాయని అన్నారు. మధిర పరిసర ప్రాంతాల్లోని రైతులు వారి ఉత్పత్తులను మధిర పట్టణంలో అమ్ముకునేందుకు మధిర పట్టణ వాసులకు తాజా కూరగాయలు అందుబాటులోకి తెచ్చేందుకు రైతు బజార్ ఏర్పాటు చేశానని తెలిపారు. మధిర పట్టణాన్ని ఎడ్యూకేషన్ హబ్‌గా మార్చాలన్న ఆలోచనతో మన పిల్లలు చదువుకుంటేనే మధిర పట్టణానికి భవిష్యత్ ఉంటుందన్న దూర దృష్టితో డిగ్రీ, జూనియర్ కళాశాలలతో పాటు హైస్కూల్ భవనానికి కొత్త బిల్డింగ్‌లు నిర్మిస్తున్నట్లు, ఇప్పటికే సంబంధిత టెండర్లను పిలిచామని తెలిపారు. మధిరను విద్యా కేంద్రంగా మార్చాలని ఆలోచనతో అగ్రికల్చర్ పాలిటెక్నిక్ కళాశాల, రెగ్యులర్ పాలిటెక్నిక్ కళాశాల, ఐటిఐలను తీసుకువచ్చినట్లు తెలిపారు. మధిర నియోజకవర్గాన్ని టెక్నాలజీ సెంటర్లుగా మార్చి యువతకు ఉపాధి కల్పించే కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. త్వరలో ఈ అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ పనులకు భూమి పూజ చేస్తామని అన్నారు. వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు అభివృద్ధి చెందితే స్థానిక రైతులకు యువతకు మేలు చేకూరుతుందన్న ఆలోచనతో మధిర, ఎర్రుపాలెం ప్రాంతాల్లో ఆధునిక ఇండస్ట్రియల్ పార్క్‌లు, పరిశ్రమలు పెట్టుకోవడానికి అవసరమైన కరెంట్, నీళ్లు, రోడ్డు, మార్కెట్ వంటి అన్ని వసతులు కల్పిస్తున్నామని తెలిపారు. నిరుద్యోగ యువత దరఖాస్తులు చేసుకుంటే పరిశ్రమలు పెట్టుకునేందుకు స్థలాలు కేటాయిస్తామని అన్నారు. మధిర పట్టణంలోని మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు మెప్మా ద్వారా వడ్డీలేని రుణాలు అందిస్తామన్నారు. రాజకీయాలకతీతంగా మధిర పట్టణాన్ని అభివృద్ధి చేసుకుందామని, ఎవరికి ఏ ఆలోచన ఉన్నా తనతో పంచుకోవాలని డిప్యూటీ సిఎం పట్టణ మేధావులు, డాక్టర్లు, లాయర్లు, జర్నలిస్టులకు విజ్ఞప్తి చేశారు. మధిర పట్టణంలో ఆర్టిసి బస్టాండ్ నిర్మాణం పెద్ద ఎత్తున జరుగుతోందని, ఐదు చెరువులను అభివృద్ధి చేస్తున్నామని, జమలాపురం ఆలయాన్ని టెంపుల్ టూరిజం కింద అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. మధిర నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయటమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్, మధిర మున్సిపల్ కమీషనర్ సంపత్‌కుమార్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొండబాల కోటేశ్వర రావు, వివిధశాఖల అధికారులు, పార్టీల నాయకులు, అభిమానులు, వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నిర్లక్ష్యానికి మూల్యం ఆరు నెలల పసి ప్రాణం..!

**-పాప మృతికి ఇంజెక్షన్లే కారణమని అనుమానం..?**
**-జూలూరుపాడు పోలీసులను ఆశ్రయించిన బేబి తండ్రి**



**ప్రజాపక్షం/జూలూరుపాడు:** వైద్యులు చేసిన నిర్లక్ష్యంతో ఓ పసి కందు ఈ ప్రపంచంలో బుడి బుడి అడుగులు వేయ కుండానే తిరిగిరాని లోకాలకు వెళ్ళింది. ఈ ఘటన జూలూరుపాడు మండలంలోని వినోభా నగర్ గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం... వినోభానగర్ గ్రామానికి చెందిన వలస ఆదివాసీ సోడి వినోద్ భార్య సోని గత ఆరునెలల క్రితం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని మాతాశిశు కేంద్రంలోని ఆపరేషన్ చేసి పురుడు పోసిన వైద్యులు తొమ్మిది రోజులు వైద్యుల పర్యవేక్షణ అనంతరం బేబి ఆరోగ్యం గానే ఉందని పంపించగా వినోభానగర్ గ్రామంలోని నివాసం వుంటున్నారు. సుమారు 6 నెలల పసి కందు లాస్య కు ఈ నెల 13న ఏఎన్ఎంలు మూడు టీకాలు వెనువెంటనే వేశారని ఇంజక్షన్లు వేసిన రోజు సాయంత్రం నుండి పాపకు తీవ్ర జ్వరం వొచ్చిందని కళ్ళు వాపులు, పాలు తాగకుండా ఇబ్బంది పడుతుంటే కొత్తగూడెం మాత శిశు కేంద్రంలోని వైద్యులవద్దకు వెళ్లగా వైద్యులు మంచి గానే ఉందని చుక్కల మందులు రాసి ఇచ్చారని, ఇంటికి వొచ్చి మందులు వాడుతున్నా బేబి పరిస్థితి తగ్గక పోగా ఆరోగ్యం విషమించిదని పాపను మెరుగైన వైద్యం కోసం కొత్తగూడెం వెళ్ళడానికి చేతిలో పైసలు లేక ఈ నెల 26వ తేదీ ఉదయం సుమారు 11గంటల సమయంలో అంబులెన్సుకి ఫోన్ చేయగా వినోభానగర్ గ్రామానికి అంబులెన్సు వొచ్చిందని పాపను అంబులెన్సు ద్వారా కొత్తగూడెం తీసుకువెళ్లే సమయంలో, వినోభానగర్ గ్రామ ఆశ కార్యకర్త అంబులెన్సు వద్దకు వొచ్చి నాకు తెలియకుండా నీ ఇష్టం వొచ్చినట్టు తీసుకు వెళ్తావా? అంటూ ఆశ కార్యకర్త, ఆమె కొడుకు బేబి తండ్రి వినోద్ పై దాడి చేసి చెప్పుతో కొట్టి బెదిరింపులకు పాల్పడినట్టు తెలిపారు. పాపకు ఏఎన్ఎం ఇంజక్షన్ వేసిన రోజు నుండి కనీసం పాప ఎలా వుంది ఆమె ఆరోగ్యం గురించి పట్టించుకోకుండా, నాపై దాడి చేసారని తెలిపారు.

### బేబి మృతికి ఇంజెక్షన్లే కారణం అనే అనుమానం..?

6నెలల పసి కందుకు ఒకేరోజు వెను వెంటనే మూడు ఇంజెక్షన్లు రెండు కాళ్లకు, ఒకటి చేతికి వేసిన తర్వాత చిన్నారికి తీవ్ర జ్వరం వచ్చిందని. ఈ విషయం వైద్యసిబ్బందికి తెలిపితే సాధారణంగా జ్వరం వస్తుందని, టానిక్ తాగించమని చెప్పారని టానిక్ కోసం స్థానిక ఆశ కార్యకర్త వద్దకు వెళ్లి అడిగితే కనీసం పట్టించుకోలేదని తల్లిదండ్రులు తెలిపారు. బేబి కి ఇంజెక్షన్లు వేసిన రోజు నుండి స్థానిక ఆశ కార్యకర్త కానీ ఏఎన్ఎం లు కనీసం బేబి ఎలా ఉందని చూడలేదని బేబిని మెరుగైన వైద్యం కోసం వెళ్తున్న మాపై దాడి చేయాల్సిన అవసరం ఏముందని బేబి తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేసారు. ఆదివారం ఉదయం బేబి ఆరోగ్యం విషమించడంతో కొత్తగూడెం ఆసుపత్రి తీసుకెళ్లగా అక్కడ వైద్యులు బేబి పరిస్థితి విషయమించిందని ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లాలని సూచించగా ఖమ్మం ఆసుపత్రికి తీసుకెళ్లగానే బేబీ మృతి చెందిందని బేబి లాస్య మృతికి ఏఎన్ఎంలు ఇంజెక్షన్లు ఇవ్వడం, వైద్యుల నిర్లక్ష్యం వలెనే పాప ఆరోగ్యం క్షీణించి చనిపోయిందని మాకు ఇంజక్షన్ల మీద అనుమానం ఉందని బాధితుడు వినోద్ జూలూరుపాడు పోలీసులను ఆశ్రయించినట్టు తెలిపారు.

### జూలూరుపాడు వైద్యాధికారి వివరణ...

జూలూరుపాడు మండల పరిధిలోని వినోద్ నగర్ గ్రామంలో ఆరు నెలల బేబీ ఇంజక్షన్లు వికటించడం వలనే బేబీ ఆరోగ్య పరిస్థితి క్షీణించి మృతి చెందిందనే అనుమానంతో లాస్య తల్లిదండ్రులు పోలీసులను ఆశ్రయించిన విషయమై స్థానిక వైద్యాధికారి వెంకటేశ్వర్లను వివరణ కోరగా ఇంజక్షన్ల వేయడం వల్ల మృతి చెందలేదని బేబి జ్వరం కారణంగా కొత్తగూడెం మాతశిశు కేంద్రంలో బేబీని అడ్మిట్ అయి ఉండాలని వైద్యులు తెలిపారని అయినా బేబీ తల్లిదండ్రులు వినకుండా ఇంటికి వచ్చేసారని బేబీ కి సరైన వైద్యం అందక తల్లిదండ్రుల నిర్లక్ష్యం కారణంగానే బేబీ మృతి చెందిందని వైద్యాధికారి తెలిపారు.

## గిరిజన దర్బారుకు అంతా హాజరుకావాలి

**ప్రజాపక్షం/భద్రాచలం :** నేడు ఐటిడిఏ సమావేశ మందిరంలో నిర్వహించే గిరిజన దర్బారుకు అదికారులంతా సమయానికి హాజరు కావాలని ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి బి రాహుల్ ఆదేశించారు. ఈ దర్బారుకు హాజరయ్యే గిరిజనులు లిఖిత పూర్వకంగా సమస్యలను తెలియజేయాలని, వాటిని ఆయా శాఖల అధికారులకు బట్వాడా చేసి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.

## జాబిశెట్టిలో లైవ్ సర్జరీ






**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఇండియన్ ఆర్థోస్కోపి సొసైటీ 1 ఆధ్వర్యంలో ఖమ్మం జాబిశెట్టి ఆసుపత్రిలో లైవ్ సర్జరీ నిర్వహించారు. ఆదివారం హైదరాబాద్‌కు చెందిన 12 మంది సూపర్ స్పెషాలిటీ ఆర్థో వైద్యులచే లైవ్‌లో జాబిశెట్టి ఆసుపత్రిలో నాలుగు సర్జరీలను నిర్వహించారు. వీటిని ఖమ్మం జిల్లాతో పాటు ఇతర జిల్లాల నుంచి వచ్చిన 150 మంది ఆర్థో వైద్యులు లైవ్ సర్జరీలను వీక్షించారు. ఈ సందర్భంగా నిర్వహకులు మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించడం తెలంగాణ రాష్ట్రంలో ఖమ్మంలోనే మొదటిదన్నారు. లైవ్ సర్జరీ నిర్వహణ ద్వారా అత్యాధునీక వసతులతో సర్జరీలను ఎలా నిర్వహించవచ్చో వైద్యులు తెలుసుకునేవిధంగా ఏర్పాటు చేశామన్నారు. అత్యాధునీక సాంకేతికతను సర్జరీలలో పరిచయం చేయాలని ఉద్దేశంతో ప్రోగ్రాం నిర్వహించామన్నారు.బెంగుళూరు, హైదరాబాద్ వంటి నగరాలకు పోకుండానే జిల్లాలోనే అత్యాధునీక సౌకర్యాలతో సర్జరీలు నిర్వహించే అవకాశాలు ఉంటాయన్నారు. ఈరోజు జరిగిన నాలుగు సర్జరీలను ఫ్రీగా చేసినట్లు నిర్వహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో యశోద ఆసుపత్రి హైదరాబాద్ ప్రముఖ వైద్యులు పూర్ణచంద్ర తేజస్వి, సెక్రటరీ డాక్టర్ గౌతమ్ జాబిశెట్టి, జాయింట్ సెక్రటరీ డాక్టర్ ఆరీఫ్, డాక్టర్ రాజ్‌కుమార్ వేముల, డాక్టర్ బొల్లికొండ శ్రీనివాస్, ఖమ్మం ఆర్థోపెడిక్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ హరిప్రసాద్, డాక్టర్ పిఎస్ఎన్‌వి ప్రసాద్, పలువురు వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు ఆటల పోటీలు






**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** స్త్రీ శిశు దివ్యాంగుల వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దివ్యాంగులకు ఆటల పోటీలను నిర్వహించారు. ఆదివారం ఎస్ఆర్అండ్ బిజిఎన్ఆర్ డిగ్రీ కళాశాల మైదానంలో నిర్వహించిన ఆటల పోటీల్లో 250 మంది దివ్యాంగులు పాల్గొన్నారు. అంధులు, బధిరిలు, మూగవారు, పోలియో, మానసిక వికలాంగులు తదితర విభాగాల దివ్యాంగులు ఉత్సాహంగా ఆటల పోటీల్లో పాల్గొన్నారు. వారికి రన్నింగ్, క్యారమ్స్, చెస్, జావలిన్ థ్రో, షాట్‌పుట్ తదితర విభాగాల్లో పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా స్త్రీ శిశు సంక్షేమ జిల్లా అధికారిణి వెల్పుల విజేత మాట్లాడుతూ గెలుపొందిన విజేతలకు కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులను అందజేయనున్నట్లు తెలిపారు. అదేవిధంగా ఈ పోటీలలో అత్యంత ప్రతిభ కనబర్చిన దివ్యాంగ క్రీడాకారులను జనవరిలో జరిగే రాష్ట్ర స్థాయి ఆటల పోటీలకు జిల్లా నుంచి పంపించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో సిబ్బంది బిందు ప్రసాద్, వేణుగోపాల్, సునీత, రమేష్, చారి తదితరులు పాల్గొన్నారు.

## జనవరి మూడు నుంచి ప్రపంచ తెలుగు మహాసభలు

**-ప్రచార పోస్టర్ ఆవిష్కరణ**



**ప్రజాపక్షం/ ఖమ్మం :** జనవరి మూడు నుంచి ఐదు వరకు గుంటూరు ఆంధ్ర సారస్వత పరిషత్, గజల్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో మూడవ ప్రపంచ తెలుగు మహాసభలు గుంటూరులో జరగనున్నాయని వికాస వేదిక సాహిత్య సంస్థ ప్రధాన కార్యదర్శి లెనిన్ శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం ప్రపంచ తెలుగు మహాసభ పోస్టర్‌ను ఖమ్మం పోస్టల్ సూపరింటెండెంట్ వీరభద్ర స్వామితో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా వీరభద్ర స్వామి మాట్లాడుతూ తెలుగు భాష గొప్పతనాన్ని నేటి తరానికి తెలియజేయడానికి ఈ మహాసభలు దోహదపడతాయన్నారు. తెలుగు అనేక భాషలకు వేదికగా నిలిచిందని, అనేక సాహిత్య ప్రక్రియలకు తెలుగే మూలమన్నారు. ఈ కార్యక్రమంలో వికాస వేదిక బాధ్యులు బుక్క సత్యనారాయణ, గాజుల భారతి, తిరునగరి శ్రీనివాస్, వి. లక్ష్మి నర్సింహాచారి, ఎ. జయవాసు, కొంపల్లి రామయ్య, గుమ్మడి పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## పేదల హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వం



**ప్రజాపక్షం/ మధిర :** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును విబిజి రామ్‌గా మార్చటం గ్రామీణ పేదల హక్కులను కాలరాయటమేనని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చావా వేణు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, పట్టణ అధ్యక్షులు మిరియాల రమణగుప్తాలు విమర్శించారు. ఆదివారం ఎఐసిసి, టిపిసిసి, తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క ఆదేశాల మేరకు మధిర పట్టణంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. మీ పథకం సర్వరూపాన్నే మార్చేశారని, ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ఈ చర్యను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మధిర మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.